శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

కర్నూలు సంపుటి : 03, సంచిక : 348చీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ /మంగళవారం - 25 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

22ఏ బాధితులకు న్యాయం చేసి తీరుతాం..

భయపడాల్సిన అవసరం లేదు వాళ్లకు డబ్బులు వాపస్

- అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది
- ప్లాట్ల బుకింగ్ కోసం డబ్బులు చెల్లించిన వారికి నగదు వెనక్కి ఇస్తాం
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు పనిచేయడం లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది
- క్యూర్ ప్రాంతంలోని రైతుల సమస్యలను చర్చించాం

హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ కోర్‌లో 22ఏ అంశం ఎంతో జఠిలంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. మిగతా 2 లో

19 ఏళ్ల కేరళ యువతి సంచలనం.. మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం

- 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి కిరీటం సొంతం
- నవంబర్‌లో ప్యూర్టోరికోలో భారత్‌కు ప్రాతినిధ్యం
- మూడేళ్లుగా ఈ కిరీటం కోసం కష్టపడ్డానన్న కజియా
- భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తేవడమే లక్ష్యమని వెల్లడి
- వైష్ణవి గణేష్ తొలి రన్నరప్‌గా ఎంపిక మిగతా 2 లో

రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గొర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

- ★దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గొర్మే సంస్థ
- ★11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గొర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- ★రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ★ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు

అమరావతి: వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గొర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. మిగతా 2 లో

ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా నాన్-జీఎంవో పాప్‌కార్న్ విత్తనం ఆవిష్కరణ

- ఏలూరు జిల్లా ముసునూరులో ఆసియాలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ యూనిట్
- 'గొర్మే పాప్‌కార్నికా' ఆధ్వర్యంలో దేశంలోనే తొలి నూతన వంగడం విడుదల
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఇతర ప్రముఖులు
- వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని పాప్‌కార్న్ సాగుకు ప్రోత్సాహం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా అభివృద్ధి చేసిన నాన్-జీఎంవో (జన్యుపరమైన మార్పులు లేని) పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని మిగతా 2 లో

కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

- కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు
- ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన మరో ఇద్దరు యువకులు

నాడు తిరుమలను కాపాడుకున్నాం, ఇప్పుడు శబరిమల కోసం పోరాడదాం

విజయవాడలో జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనం

- పీవీఎన్ మాధవ్
- హిందూ ధర్మంపై నాస్తికులు దాడి చేస్తున్నారన్న ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్
- శబరిమల పవిత్రతను కాపాడటానికి పోరాడాలని పిలుపు
- అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి టీటీడీ కృషి చేస్తుందని హామీ

అమరావతి: హిందూ ధర్మం, దేవాలయ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని, శబరిమల పవిత్రతను కాపాడటానికి అయ్యప్ప భక్తులు, మిగతా 2 లో

శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా: విజయసాయిరెడ్డి

- పార్టీ పేరు, జెండా, విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన విజయసాయిరెడ్డి
- విజయవాడ వేదికగా పూర్తి వివరాలను వెల్లడిస్తానన్న విజయసాయి
- ప్రజల గొంతుక వినిపించేందుకు ప్రతిపక్ష హోదా అక్కర్లేదని వ్యాఖ్య వివరాలు 2 లో

2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు

విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

- ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
- రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు
- మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం
- ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు మిగతా 2 లో

రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ.. కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

- రేవంత్‌రెడ్డితో భట్టి విక్రమార్క అత్యవసర భేటీ
- కొండా సురేఖ వ్యాఖ్యలపై ప్రధానంగా చర్చ
- వివాదాల ప్రభావంపై నేతల సమీక్ష
- తదుపరి చర్యలపై సమాలోచనలు
- పాలన, శాఖల పనితీరుపైనా చర్చ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మిగతా 2 లో

ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుంది

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

- ★అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ★ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- ★విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- ★అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన

హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. మిగతా 2 లో

'నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం'

- 'వికసిత్ భారత్' ప్రణాళికలో భాగంగానే మేము 'తెలంగాణ రైజింగ్ 2047'ను ప్రకటించాం

హైదరాబాద్: గుజరాత్ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. నా పర్యటనకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై ఆయన సోమవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం మిగతా 2 లో

3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు: జెలెన్‌స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్-రష్యా మధ్య పోరు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమపై విరుచుకుపడేందుకు రష్యా పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోందని, అందులో భాగంగా కొత్తగా దాదాపు 3 లక్షల మంది సైనికులను సమీకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఆయన ఆరోపించారు. డొనెట్స్క్ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా మాస్కో అడుగులు వేస్తోందని జెలెన్‌స్కీ తెలిపారు. సెప్టెంబరులో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ కొత్త బలగాల సమీకరణ ప్రక్రియ ఊపందుకుంటుందని అన్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి రష్యా పెద్ద సంఖ్యలో సైనికులను కోల్పోయినప్పటికీ, తన ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని చెప్పారు. రష్యా ప్రస్తుతం ఏటా సుమారు 1,300 బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసే స్థాయికి చేరుకుందని ఆరోపించారు. యుద్ధానికి ముగింపు పలికే దిశగా వచ్చే వేసవి కాలం నాటికి శాంతి చర్చలు జరిగే అవకాశం ఉండవచ్చని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు.

పాక్ ఆర్మీ చీఫ్‌పై మౌలానా ఫైర్.. 1971 ఓటమిని గుర్తుచేస్తూ తీవ్ర విమర్శలు

ఢిల్లీ: పాకిస్థాన్ సైన్యంపై ఆ దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం (జేయూఐ-ఎఫ్) చీఫ్ మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్, ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ ఎదుర్కొన్న పరాభవాన్ని గుర్తుచేస్తూ, సైన్యం తీరును ఆయన తూర్పారబట్టారు. పెషావర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఫజ్లుర్ రెహ్మాన్ మాట్లాడుతూ, దేశంలో నిరంతర అణిచివేత, రక్తపాతం కొనసాగితే నూతన భౌగోళిక సరిహద్దులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, సైన్యం ప్రగల్భాలు పలకడం ఎంతమాత్రం సరికాదని ఆయన మండిపడ్డారు. 1971 యుద్ధానికి ముందు నాటి ఆర్మీ చీఫ్ యాహ్యా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. "మేము శత్రువులతో పర్వతాల్లో, ఎడారుల్లో, వీధుల్లో పోరాడతాం. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అని యాహ్యా ఖాన్ నాడు అన్నారని, కానీ చివరకు పాకిస్థాన్ సైన్యం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని రెహ్మాన్ ఎద్దేవా చేశారు. భారత్‌తో కేవలం 13 రోజుల పాటు జరిగిన ఆ యుద్ధం ఫలితంగానే బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, 1971 డిసెంబర్ 16న సుమారు 93,000 మంది పాకిస్థాన్ సైనికులు భారత దళాల ఎదుట లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. నాటి పరిస్థితులకు, నేటికీ పెద్దగా వ్యత్యాసం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సైన్యం సంబరాలు చేసుకోవడం భావ్యం కాదని ఫజ్లుర్ రెహ్మాన్ అభిప్రాయపడ్డారు.

శ్రావణమాసం మూడో శుక్రవారం కొత్త పార్టీని ప్రకటిస్తా: విజయసాయిరెడ్డి

అమరావతి: తాను కొత్త పార్టీని ప్రారంభించబోతున్నట్టు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ విషయానికి సంబంధించి ఆయన ఈరోజు మరింత క్లారిటీ ఇచ్చారు. శ్రావణమాసం మూడో శుక్రవారం నాడు తన నూతన రాజకీయ పార్టీకి సంబంధించిన పేరు, జెండా, విధివిధానాలు మరియు పూర్తి ప్రణాళికను విజయవాడ వేదికగా అధికారికంగా వెల్లడిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై పోరాడేందుకు, ప్రజల తరపున గొంతుక వినిపించేందుకు చట్టసభల్లో ప్రత్యేకంగా ప్రతిపక్ష హోదా ఏమీ అవసరం లేదని విజయసాయి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ మాత్రమే ఏకైక ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సమస్యలను నేరుగా సభల వరకు తీసుకెళ్లేందుకు ఒక బలమైన స్వతంత్ర రాజకీయ వేదికను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు.. గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

అమరావతి: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని సముద్ర తీరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు భారీ అలల ఉద్ధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.

అసలేం జరిగిందంటే.. కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది. ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. గల్లంతైన వారిలో ఒకరు కవల సోదరుడు కావడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం పోలీసులు, సహాయక బృందాలు సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బాధితుల కుటుంబాలకు అందుబాటులో ఉండి, వారికి ధైర్యం చెప్పాలని, సహాయక చర్యల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?.. జనసేన గూటికి సుస్మిత?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర ప్రచారం ఒకటి ఊపందుకుంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత వివాదాల నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారని, జనసేన నేతలతో చర్చలు కూడా జరుగుతున్నాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కొండా ఫ్యామిలీకి, కాంగ్రెస్ అధిష్ఠానానికి మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పరకాల అసెంబ్లీ టికెట్‌ను ఆశిస్తున్న సుస్మిత, తనకు అవకాశం ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. దీనిపై ఆమె పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి వివరణ ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి తరుణంలోనే సుస్మిత జనసేన వైపు చూస్తున్నారని, ఆ పార్టీ నేతలతో మంతనాలు జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో పార్టీని విస్తరించే పనిలో ఉన్న జనసేన, ఆమె చేరికకు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా వైద్యారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఆ పార్టీ విస్తరణ వ్యూహాలకు బలం చేకూరుస్తోంది. అయితే, ఈ ప్రచారంపై కొండా సుస్మిత వైపు నుంచి గానీ, జనసేన పార్టీ నుంచి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాంగ్రెస్‌లో అంతర్గత వివాదం ముదురుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ ప్రచారం రాజకీయంగా తీవ్ర ఆసక్తిని రేపుతోంది.

చంద్రబాబు నిజమైన జాతీయవాది.. అభివృద్ధిని ఆటంకపరచరు: ఉపరాష్ట్రపతి ప్రశంసలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. ఆయన జాతీయవాదం రాష్ట్ర ప్రగతికి ఏమాత్రం అడ్డురాదని, ఇదే ఆయనలోని గొప్పతనమని ప్రశంసించారు. ఏలూరు జిల్లా ముసునూరులో జరిగిన నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనా దక్షతపై ప్రశంసల జల్లు కురిపించారు. ముసునూరు గ్రామాన్ని ఒక విజయగాథగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని, ఎందుకంటే ఇది భారతీయ రైతుల పురోగతికి సంబంధించినదని ఉపరాష్ట్రపతి అన్నారు. తన ప్రసంగంలో ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. "రెండు నెలల క్రితం 'దినమలర్' అనే తమిళ పత్రికలో మొక్కజొన్న పరిశ్రమలో పారిశ్రామికవేత్త పట్టాభి రామారావు సాధించిన అసాధారణ విజయాల గురించి చదివాను. ఒకే ఒక్క వ్యవసాయ ఉత్పత్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. వెంటనే ఆయనకు అభినందనలు తెలుపుతూ ఒక లేఖ రాశాను" అని వివరించారు. ఆ తర్వాత పట్టాభి రామారావు తనను కలిసి పాప్‌కార్న్‌ను బహూకరించారని గుర్తుచేసుకున్నారు. ఈ ఘటన తర్వాత జరిగిన ఒక యాదృచ్ఛిక సంఘటనను ఉపరాష్ట్రపతి సభతో పంచుకున్నారు. కొద్దిరోజులకే ఉపరాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పట్టాభి ఇచ్చిన పాప్‌కార్న్‌ను అందరికీ అందించానని తెలిపారు. ఒక భారతీయ రైతు వ్యవస్థాపక శక్తిని, ఆయన పండించిన ఉత్పత్తి సత్తాను చాటిచెప్పడానికే ఈ ఉదాహరణను చెబుతున్నానని రాధాకృష్ణన్ అన్నారు. రైతులే ఈ దేశానికి వెన్నెముక అని ఆయన పునరుద్ఘాటించారు. జీడీపీ, అభివృద్ధి గురించి మనం మాట్లాడక ముందే తరతరాలుగా ఈ నాగరికతకు అన్నం పెట్టింది రైతేనని అన్నారు. "మన పండుగలు, పంచాంగాలు, కాలగమన భావన సైతం విత్తనం వేయడం నుంచి పంట కోయడం వరకు సాగిన వ్యవసాయ చక్రం ఆధారంగానే రూపుదిద్దుకున్నాయి. జనవరి 14న దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో మకర సంక్రాంతి, పంజాబ్‌లో లోహ్రీ, తమిళనాడులో పొంగల్, అసోంలో బిహు అంటూ పంటల పండుగను జరుపుకుంటాం. ఇంతటి వైవిధ్యభరితమైన మన దేశాన్ని వ్యవసాయం ఏకం చేస్తోంది" అని ఆయన వివరించారు. ప్రస్తుత ధరల ప్రకారం దేశ స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా దాదాపు ఐదో వంతు ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్నికా ఎండీ ఎస్పీబీ పట్టాభి రామారావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి.. గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం

మొదటి పేజీ తరువాయి

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో విలువ జోడింపు (ఖుశ్రీబవ౹౹ూ౦౦౦౬౬౦౬) ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే,



వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60-70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ-బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

'నా అమెరికా పర్యటన రద్దు.. తెలంగాణ ప్రజలకే అవమానం'

మొదటి పేజీ తరువాయి

నా విదేశీ పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం సరైనది కాదు. ఈ వైఖరిని అందరూ తప్పుబడుతున్నారు. 'వికసిత్ భారత్' ప్రణాళికలో భాగంగానే మేము 'తెలంగాణ రైజింగ్ 2047'ను ప్రకటించాం. ముఖ్యంగా విద్యా, క్రీడా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటనను తలపెట్టాం. లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చిన కేంద్రం, అమెరికా వెళ్లేందుకు మాత్రం నిరాకరించింది. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించలేదనే కారణంతోనే కేంద్రం అనుమతి నిరాకరించిందంటూ బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. కొందరు బీజేపీ నేతలు కావాలనే కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు. నేను లండన్, అమెరికా పర్యటనల పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి ముందుగానే అందించా. కేంద్రం కేవలం రాజకీయ కారణాలతోనే నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించింది. నా పర్యటనను అడ్డుకోవడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. కేంద్రం నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలి. ఇది నాకు జరిగిన అవమానం కాదు.. తెలంగాణ జరిగిన అవమానం. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిస్తోంది. ఈ వివక్షను సహించేది లేదు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తాం. తెలంగాణ బీజేపీ ఎంపీలకు అభివృద్ధి అవసరం లేదా?. కేంద్రం తీరు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఒక రాష్ట్ర సీఎం పర్యటనను అడ్డుకోవడం ఆషామాషీ కాదు. నా పర్యటనను అడ్డుకోవచ్చు. కానీ ఆలోచనను కాదు. సీఎం పర్యటనను అడ్డుకోవడం అంటే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. విదేశాల్లో ఉండి మాట్లాడితే దేశ ద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి మాట్లాడుతున్నా' అని వ్యాఖ్యానించారు.

రేవంత్‌తో భట్టి అత్యవసర భేటీ.. కొండా సురేఖ అంశంపైనే ప్రధాన చర్చ?

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో వరుస పరిణామాల వేళ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అత్యవసరంగా సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. కొన్ని రోజులుగా వివాదాస్పద అంశాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఈ వ్యవహారాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠపై చూపుతున్న ప్రభావంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ అంశంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమాలోచనలు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి ఎలా ముగింపు పలకాలి? పార్టీపై ప్రభావం పడకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? అనే అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పాలనాపరమైన అంశాలు, వివిధ శాఖల పనితీరుపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన రాజకీయ వ్యూహంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భేటీకి ప్రాధాన్యం ఏర్పడటంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. సమావేశం తర్వాత ఎలాంటి నిర్ణయాలు వెలువడతాయన్న దానిపై ఆసక్తి నెలకొంది.

2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్-5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.

22ఏ బాధితులకు న్యాయం చేసి తీరుతాం..

హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ కోర్‌లో 22ఏ అంశం ఎంతో జఠిలంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. 22ఏ బాధితులకు ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో న్యాయం చేసి తీరుతుందన్నారు. హైదరాబాద్‌లో (సోమవారం) ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అబద్ధాలతో ప్రతిపక్షం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని.. ఈ అంశంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి తేల్చిచెప్పారు. మంత్రి మాట్లాడుతూ.. ప్లాట్ల బుకింగ్ కోసం డబ్బులు చెల్లించిన వారికి నగదు వెనక్కి ఇస్తాం. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు పనిచేయడం లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇప్పటివరకూ ఆ నంబర్‌కు వేలాదిగా కాల్స్ వచ్చాయి. క్యూర్ ప్రాంతంలోని రైతుల సమస్యలను చర్చించాం. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్లు చేస్తాం. ఫాస్ట్ ట్రాక్‌లో రిజిస్ట్రేషన్లు చేస్తాం. అని మంత్రి అన్నారు.

సెక్షన్ 22ఏ సమస్య ఏంటి?

రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22ఏ ప్రకారం ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్ ఆస్తులు, అసైన్డ్ భూములు, భూదాన భూములు, కోర్టు వివాదాల్లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ఇటీవల ప్రభుత్వం తీసుకవచ్చిన 'భూ భారతి'లో 2026 ఏప్రిల్‌లో రెవెన్యూ శాఖ నిషేధిత ఆస్తుల జాబితాను నవీకరించింది. ఈ ప్రక్రియలో అధికారులు సరైన పరిశీలన లేకుండానే జాబితాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపారు. ఒకే సర్వే నంబర్‌లో కొంత భాగం ప్రభుత్వ భూమి ఉంటే, ఆ సర్వే నంబర్‌లోని మొత్తం ప్రైవేట్ పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడంతో ఈ గందరగోళం తలెత్తింది.

భయపడాల్సిన అవసరం లేదు వాళ్లకు డబ్బులు వాపస్

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో ఈ సమస్య తీవ్రత అధికంగా ఉంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాలతో పాటు, దశాబ్దాల క్రితం హుడా, హెచ్ఎండీఏ అనుమతులతో ఏర్పడిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు కూడా ఈ జాబితాలో చేరాయి. రిజిస్ట్రేషన్ కోసం వెళ్లినప్పుడే తమ ఆస్తులు నిషేధిత జాబితాలో ఉన్నాయని యజమానులకు తెలియడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుంది

హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు. అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.

నాడు తిరుమలను కాపాడుకున్నాం, ఇప్పుడు శబరిమల కోసం పోరాడదాం: పీవీఎన్ మాధవ్

అమరావతి: హిందూ ధర్మం, దేవాలయ వ్యవస్థలను నాశనం చేసేందుకు పెద్ద కుట్ర జరుగుతోందని, శబరిమల పవిత్రతను కాపాడటానికి అయ్యప్ప భక్తులు, హిందూ సమాజం నడుం బిగించాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం జరిగిన అయ్యప్ప గురుస్వాముల రాష్ట్ర సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, నాస్తికులు, కొందరు అన్యమతస్థులు హిందూ ధర్మంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తిరుమలలో ఏడుకొండలను రెండు కొండలుగా మార్చేందుకు, ఆచారాలను మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. అప్పుడు హిందూ సమాజం పోరాడి తిరుమల పవిత్రతను కాపాడుకుందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు శబరిమల రక్షణకు కూడా పోరాడాలన్నారు. "స్వామియే శరణమయ్యప్ప అంటూనే, ధర్మాన్ని నాశనం చేసే శక్తుల పీచమణిచేందుకు కూడా సిద్ధం కావాలి" అని ఆయన ఉద్బోధించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేరళలోని ప్రభుత్వం మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. గతంలో టీటీడీ నిధులపై జరిగిన చర్చను ప్రస్తావిస్తూ, "వెంకటేశ్వర స్వామి వడ్డీ కాసుల వాడే కానీ, వడ్డీ వ్యాపారి కాదు" అని తాను అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. టీటీడీ చట్టం ప్రకారం ఇతర దేవాలయాల్లో అన్నప్రసాదం అందించేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేలా మాధవ్‌తో చర్చిస్తామన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో భక్తులు లేవనెత్తిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఇది కేవలం అయ్యప్ప భక్తుల సమస్య కాదని, యావత్ హిందువుల సమస్యగా భావించి పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా అభివృద్ధి చేసిన నాన్-జీఎంవో (జన్యుపరమైన మార్పులు లేని) పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని వారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ముసునూరు మండలం కాత్రేనిపాడు వద్ద ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌లు ఉపరాష్ట్రపతిని సాదరంగా ఆహ్వానించి వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేశారు. 'గోర్మే పాప్‌కార్నికా' సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన హైబ్రిడ్ వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం విశేషం. ఈ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని, వేల ఎకరాల్లో పాప్‌కార్న్ సాగును ప్రోత్సహిస్తోంది. దేశంలోని అనేక మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. నాన్-జీఎంవో వంటి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఏపీ రైతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన ఆవిష్కరణ స్థానిక రైతులకు గొప్ప వరం కానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

19 ఏళ్ల కేరళ యువతి సంచలనం.. మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం



ఢిల్లీ: కేరళకు చెందిన 19 ఏళ్ల కజియా లిజ్ మెజో 'మిస్ యూనివర్స్ ఇండియా 2026' కిరీటం దక్కించుకుంది. జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో ఆదివారం జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె విజేతగా నిలిచింది. దేశవ్యాప్తంగా పోటీపడిన 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి టైటిల్ సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేత మానికా విశ్వకర్మ ఆమెకు కిరీటం అలంకరించారు. దీంతో నవంబర్‌లో ప్యూర్టోరికోలో జరిగే 75వ మిస్ యూనివర్స్ పోటీలో భారత్ తరఫున కజియా ప్రాతినిధ్యం వహించనుంది. కిరీటం దక్కిన అనంతరం కజియా ఆనందం వ్యక్తం చేసింది. ఈ కిరీటం కోసం మూడేళ్లకు పైగా కష్టపడ్డానని తెలిపింది. తన సొంత రాష్ట్రం కేరళకు ఈ విజయాన్ని తీసుకెళ్లడం ఎంతో గర్వంగా ఉందని చెప్పింది. 19 ఏళ్ల వయసులో ఇంత పెద్ద వేదికపై నిలవడానికి ఎంతో ధైర్యం అవసరమైందని కజియా పేర్కొంది. తనపై తనకు నమ్మకం పెంచుకోవడం అతిపెద్ద సవాలుగా భావించానని తెలిపింది. భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తీసుకురావడమే తన తొలి లక్ష్యమని కజియా చెప్పింది. తాను చేసే ప్రతి పనిలో భారత్, కేరళకు ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నట్లు తెలిపింది. విజేతను ఎంపిక చేసిన జడ్జింగ్ ప్యానెల్‌లో మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, ఊర్వశి రౌతేలా, రియా సింఘా, పర్యావరణవేత్త ప్రగ్యా కపూర్ ఉన్నారు. సెలీనా జైట్లీ కూడా జడ్జిగా వ్యవహరించారు. వైష్ణవి గణేశ్ తొలి రన్నరప్‌గా నిలిచింది. ఆమెకు మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026 టైటిల్ దక్కింది. అనుశ్రీ సాతవ్లేకర్ రెండో రన్నరప్‌గా నిలిచింది. తేజస్విని శ్రీవాస్తవ మూడో రన్నరప్, అనుభా వశిష్ఠ్ చౌదరి నాలుగో రన్నరప్‌గా నిలిచారు.

శ్రీమఠం హుండీ ఆదాయం రూ. 2.81 కోట్లు

మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 24: శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 2.81 కోట్లు వచ్చినట్లు మఠం అధికారులు తెలిపారు.ఆగస్టు నెలకు సంబంధించి 19 రోజుల హుండీని ఆగస్టు 24న తెరిచి లెక్కించారు. మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది.ఇందులో కరెన్సీ రూ. 2,73,34,635, చిల్లర నాణేలు రూ. 8,34,500, మొత్తం రూ. 2,81,69,135 ఆదాయం వచ్చింది. అలాగే 94 గ్రాముల బంగారం, 515 గ్రాముల వెండి భక్తులు కానుకగా సమర్పించారు. వచ్చిన కానుకలను బ్యాంకులలో జమ చేస్తామని మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలిపారు.

గురజాలలో గొడవలకు తావులేదు..

సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి...

నందవరం,శివసూర్య, ఆగస్టు 24:మండలంలోని గురజాల గ్రామంలో పొలాలకు వెళ్లే రస్తా విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో నిన్న జరిగిన ఘటనలను....పొలాలకు వెళ్లే రహదారి విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి కానీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఆయన అన్నారు.ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో ప్రజలు సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలి తప్ప రాజకీయ విభేదాలు, చిన్నచిన్న సమస్యలను కారణంగా చూపి గొడవలు సృష్టించడం సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇకనైనా సంయమనం పాటించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని, సమస్య ఏదైనా అధికారుల ద్వారా పరిష్కరించుకునే ప్రజాస్వామ్య పద్ధతిని పాటించాలని కోరారు.గురజాల గ్రామంలో ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని వర్గాల వారు సహకరించాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ పై హియరింగ్

మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 24: మండలంలో సోమవారం జిల్లా అధికారులు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హియరింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా జడ్పీ సీఈవో కే వెంకటరమణ మండలంలో సంతోషపురం, చిన్నహంస గ్రామాల్లో హియరింగ్, వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించడంతో పాటు అక్షర దోషాలు, ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటరుగా నమోదైన అంశాలను అధికారులు పరిశీలించారు. సంబంధిత ఓటర్ల వివరాలు, రికార్డులను పరిశీలించి అవసరమైన ధ్రువీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, బి ఎల్ ఓ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్

--శాసనసభ్యులు మామిడి గోవిందరావు

మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 24: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కి ప్రజలు తమ యొక్క సమస్యలను నేరుగా శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు కోసం ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు కార్యాలయం సిబ్బంది తెలియజేసారు.

నిరంతరము ప్రజా సేవకే అంకితమై, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గం రూపురేఖలని మార్చే దిశగా అడుగులు వేస్తున్న శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి పలువురు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ యొక్క సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హామీ ఇచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

---ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 24: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు 6.50 లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేసిన పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. వివరాలకు వెళితే... మెళియాపుట్టి గ్రామానికి చెందిన కాళ్ల వినోద్ కి 2.50 వేల రూపాయలు, పెద్ద పద్మపురం గ్రామానికి చెందిన ఉర్లాన విశ్వనాథం కి 2.50 వేల రూపాయలు, మర్రిపాడు సి గ్రామానికి చెందిన నక్క సుగుణాకర్ రావు కి 1.50 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఇటీవల వీరు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన విషయం స్థానిక నాయకుల ద్వారా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి తెలియజేయగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు 6,36,602/- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి, అండగా నిలుస్తున్న ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నామన్నారు. ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిధి కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, జొన్న హేమంత్, కదంబాల పైడిరాజు, మాలతి శ్రీధర్, ఉర్లాన వసంత్ కుమార్, వట్టికూళ్ల చక్రి, రవ్వల గణపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

--ఎమ్మెల్యే సహకారంతో రెండు నూతన బోర్లు

--టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్

--మండల టీడీపీ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ భార్గవ్ యాదవ్,

నందవరం,శివసూర్య,ఆగస్టు 24,నందవరం గ్రామలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను కూటమి ప్రభుత్వంతోనే పరిష్కరం జరుగుతుందని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముగతి ఈరన్న గౌడ్ అన్నారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి సహకారంతో నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం కొరకు సోమవారం ఉదయం రెండు బోర్లు వేయించడంతో గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అన్నారు .ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి,ప్రత్యేక చొరవ, సహకారంతో గ్రామంలో నూతనంగా రెండు బోర్లు వేయించారు. దీంతో తాగునీరు సమస్య కొంతవరకు పరిష్కారం కానుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బీవీ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందవరం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ధర్మాపురం గోపాల్, మండల ఆర్ట్ రైజింగ్ అసిస్టెంట్ ముగతి భార్గవ్ యాదవ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, గొర్రెలు సంఘం ప్రెసిడెంట్ కొండారెడ్డి,చాకలి రామకృష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,మాజీ సర్పంచ్ బాలరాజు,మంత్రి రాజు, యాగంటి లక్ష్మన్న, దాసరి చెన్నయ్య,అర్జున్ యాదవ్, గొల్ల గోవింద్,తదితరులు పాల్గొన్నారు

ఈ నెల 27న బాపట్ల జిల్లాలో 'ఖేలో ఇండియా సంవాద్' కార్యక్రమం

బాపట్ల,శివసూర్య,ఆగస్టు 24:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేరా యువ భారత్, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఖేలో ఇండియా సంవాద్ -- ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్" కార్యక్రమం బాపట్ల జిల్లాలోని బాపట్ల ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ మరియు బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలలో ఘనంగా నిర్వహించనున్నారు అని ఉమ్మడి గుంటూరు జిల్లా మేరా యువ భారత్ ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని రెండు కళాశాలల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అలాగే ఈ కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వర్చువల్ ప్రసంగాన్ని విద్యార్థులు, యువత ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించనున్నారు అని అలాగే స్థానిక క్రీడాకారులతో చర్చ, ప్రజాప్రతినిధుల ప్రసంగాలుతో పాటు జరిగే యువ సంవాద్ కార్యక్రమంలో యువత అభిప్రాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలను, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, 2036 ఒలింపిక్స్‌కు ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడం, క్రీడల ద్వారా యువతలో నాయకత్వం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందించడం వంటి అంశాలపై చర్చించనున్నారు అని అలాగే వికసిత్ భారత్ఏ2047 లక్ష్య సాధనలో యువత పాత్ర, యువతకు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ మరియు ఆర్థిక పరిజ్ఞానం, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం, మేరా యువ భారత్ ద్వారా యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై కూడా యువత తమ అభిప్రాయాలను వెల్లడించే ఈ కార్యక్రమంలో భాగంగా యువతను మేరా యువ భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా ప్రోత్సహించడంతో పాటు, వారి సూచనలు డిజిటల్‌గా అందించేందుకు వేదిక వద్ద ఞ= కోడ్ సదుపాయం కల్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాపట్ల జిల్లాలోని విద్యార్థులు, యువత క్రీడలు, ఫిట్‌నెస్, యువజన నాయకత్వం మరియు దేశ నిర్మాణం లో భాగం అవుతారు అని ఆమె పేర్కొన్నారు

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి - కలెక్టరేట్ లో బాధితుల ఫిర్యాదు

గోనెగండ్ల,శివసూర్య, ఆగస్టు 24: గోనెగండ్లలో అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న నూరాబిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. వివరాలకు వెళితే గోనెగండ్ల గ్రామానికి చెందిన

కీర్తిశేషులు మాబురెడ్డి, అజ్జూబీ దంపతులకు 8 మంది కుమార్తెలు ఉన్నారని, తల్లికి వారసత్వంగా వచ్చిన మూడు ఎకరాల 32 సెంట్లు భూమిని 8 మందికి కూతుళ్లకు పంచాలని పెద్దలు నిర్ణయించారని తెలిపారు. అయితే ఐదవ కుమార్తె నూరాబి అయినా ఆమె మతిస్థిమితం సరిగా లేని తల్లితో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుందని ఆరోపించారు. నిలదీస్తే దుర్భాషలాడుతోందని, దీనికి సహకరించిన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుని, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

ప్రమాదంలో గాయపడిన బీజేపీ నాయకురాలు, అడ్వకేట్ మహేశ్వరీకి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ పరామర్శ...

ఎమ్మిగనూరు,శివసూర్య,ఆగష్టు 24. బైక్ ప్రమాదంలో గాయపడి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న బీజేపీ నాయకురాలు, అడ్వకేట్ మహేశ్వరీని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ పరామర్శించారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీలోని మహేశ్వరీ స్వగృహానికి వెళ్లిన ఆయన, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రమాదం జరిగిన తీరుతో పాటు ప్రస్తుతం అందుతున్న వైద్య సేవల వివరాలను మహేశ్వరీ భర్త కేశవ అడిగి తెలుసుకున్నారు. మహేశ్వరీ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని గురురాజ్ దేశాయ్ గారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.మహేశ్వరీ గారి ఆరోగ్య పరిస్థితిపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామన్న గౌడ్ , బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర , బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి , కల్లెలు శివ , శివ , పంపయ్య , అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరీని పరామర్శించి, ఆమె త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆరాధన మహోత్సవాలకు సర్వం సిద్ధం : పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు

భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన: పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులునన్ను

మంత్రాలయం,శివసూర్య,ఆగస్టు 24:శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలకు సర్వం సిద్ధం చేశామని మంత్రాలయ మఠ పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ తెలిపారు. సోమవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి ఆరాధన ఏర్పాట్ల వివరాలు వెల్లడించారు.ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 2 వరకు సప్తరాత్రోత్సవాలు ఈ ఏడాది ఆరాధన ఉత్సవాలు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 2 వరకు సప్తరాత్రోత్సవాల పేరిట అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉత్సవాల వివరాలు ఇలా..

- ఆగస్టు 27: సాయంత్రం పీఠాధిపతి చేతుల మీదుగా గజారోహణతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అదే రోజు లక్ష్మీ

పూజ, అశ్వ పూజ, పరిపాలన భవనాలు, వివిధ శాఖల కార్యాలయాల్లో పూజలు.- ఆగస్టు 28:ఉదయం శాకోత్సవం. సాయంత్రం పరిమళ పుష్కరిణిలో తెప్పోత్సవం. శ్రీమఠం నుండి పుష్కరిణి వరకు ప్రహ్లాద రాజును పండితుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అశేష జనవాహిని మధ్య ఊరేగిస్తారు.- ఆగస్టు 29 పూర్వారాధన:మూల బృందావనానికి విశేష పూజలు.

సాయంత్రం యోగీంద్ర కళామండపంలో శ్రీ రాఘవేంద్ర ప్రశస్తి అవార్డుల ప్రధానం. మఠం ఆచార సాంప్రదాయం ప్రకారం ఒక విద్వాంసుడికి, ఒక సామాజికవేత్తకు అవార్డు ఇస్తారు. ఈ ఏడాది మఠం ప్రిన్సిపాల్ వాదిరాజాచారి, తమిళనాడు తంజావూరు యూనివర్సిటీకి చెందిన సామాజికవేత్త వైద్య సుబ్రహ్మణ్యంకు అవార్డులు అందజేస్తామన్నారు.- ఆగస్టు 30 మధ్యారాధన: బృందావనానికి మహా పంచామృత అభిషేకం, బంగారు రథోత్సవంలో స్వామివారి చిత్రపట ఊరేగింపు, రాత్రి తెప్పోత్సవం.- ఆగస్టు 31 ఉత్తరారాధన: రాఘవేంద్ర స్వామిని గురుసార్వభౌమ వేద పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి వసంతోత్సవం, అనంతరం మహా రథోత్సవం. మహా రథోత్సవానికి హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపిస్తారు. సెప్టెంబర్ 1:పూర్వ పీఠాధిపతి సుజ్ఞానేంద్ర తీర్థుల ఆరాధన.- సెప్టెంబర్ 2:సర్వ సమర్పణోత్సవంతో ఉత్సవాల ముగింపు.భక్తుల కోసం ఏర్పాట్లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. వయోవృద్ధులు, చిన్న పిల్లల తల్లులకు, వీఐపీలకు, అలాగే సేవాకర్తలకు, ప్రత్యేక క్యూలైన్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, రాయచూరు నవోదయ హాస్పిటల్, కల్లదేవకుంట పీహెచ్సీ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయి. తాగునీరు, భద్రత కోసం పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వయం, నదీ తీరంలో సెక్యూరిటీ ఏర్పాటు చేశామన్నారు.తుంగభద్రలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో డ్యాం అధికారులతో మాట్లాడి నీటిని విడిపించామని, భక్తుల స్నానాల కోసం నదీ తీరంలో షవర్లు, బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామన్నారు.ఆరాధన ఉత్సవాలకు వచ్చిన భక్తుల కోసం నంద్యాలకు చెందిన రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ వారు ఉచిత బస్సులు ఏర్పాటు చేశారని, అవి బస్టాండ్ నుండి గోశాల, గోశాల నుండి మఠం వరకు తిరుగుతాయన్నారు. ఈ ఆరాధన ఉత్సవాల్లో ఈ ఉచిత బస్సు పథకం సక్సెస్ అయితే వాటిని భవిష్యత్తులో టిటిడి చేపట్టిన శ్రీవారి ధర్మ రథం లాంటి పథకాన్ని కూడా శ్రీ మఠం నిర్వహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.పట్టణ అభివృద్ధి, నిర్మాణాలు రాధన నేపథ్యంలో పురవీధులు, రోడ్లు శుభ్రం చేసి విద్యుత్ దీపాలతో అలంకరించామని, మఠం భవనాలకు పెయింటింగ్ వేశామన్నారు. మెయిన్ రోడ్డులో నూతన వసతి గృహం సిద్ధం చేశామన్నారు. పార్కింగ్ కోసం మాధవరం రోడ్డు హెలిప్యాడ్ మైదానం, నాగలదిన్నె రోడ్డు మఠం భూమి, ఎమ్మిగనూరు రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లను సిద్ధం చేశామని, ఆటోల కోసం పాత హైస్కూల్ వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేశామన్నారు.భవిష్యత్తులో ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల ప్రణాళికలు రూపొందిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కోరామన్నారు.టిసిఎస్ సంస్థ సహకారంతో 14-15 కోట్ల వ్యయంతో మురుగునీటి శుద్ధి ప్లాంట్ ప్రారంభమైందని, కొండాపురం వద్ద రిజర్వాయర్ కు భూమి పూజ చేశామని, అది 18 నెలల్లో పూర్తవుతుందని, దీనివల్ల ఆరు నెలల పాటు నీటి కొరత ఉండదన్నారు.అన్నపూర్ణ భోజనశాల దగ్గరలో థీమ్ పార్క్, రాఘవేంద్ర కూడలిలో పాత ఆర్ అండ్ బి స్థలంలో 100 కోట్ల వ్యయంతో మఠం నిధులతో 12 అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.భక్తులు స్వచ్ఛత, సమయపాలన పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు, ఐపీ నరసింహమూర్తి, వ్యాసరాజ స్వామి, మీడియా కోఆర్డినేటర్ శ్రీనిధి పాల్గొన్నారు.

ఉప్మా తిని 8 మంది విద్యార్థులకు వాంతులు

వేంసూరు పీహెచ్‌సీలో చికిత్స.. పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు

సత్తుపల్లి ఆర్సి/ ఆగస్టు 24 వేంసూరు మండలం మర్లపాడు జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. పాఠశాలలో ఉప్మా తిన్న అనంతరం 8 మంది విద్యార్థులు వాంతులు చేసుకుని అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది అస్వస్థతకు గురైన విద్యార్థులను

వేంసూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది విద్యార్థులకు చికిత్స అందించారు. ఉప్మా తిన్న తర్వాతే విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో ఫుడ్ పాయిజన్ అయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న 8 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు

రైతాంగ ఉద్యమానికి సారంపల్లి మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం

-- జాజిరి శ్రీనివాస్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు

సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 24 (సీపీఎం సీనియర్ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి కమ్యూనిస్టు, రైతాంగ ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. ఆయన మృతికి సంతాపంగా సీపీఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గంగారం ప్రజాసంఘాల కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి జాజిరి శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సారంపల్లి మల్లారెడ్డి జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమానికి, రైతాంగ పోరాటాలకు అంకితమై పనిచేశారని కొనియాడారు. రైతుల సమస్యలు, వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై ఆయనకు విశేషమైన అవగాహన ఉండేదన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో పోషించిన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై నిబద్ధతతో పోరాడిన మల్లారెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని జాజిరి శ్రీనివాస్ అన్నారు. రైతులు, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో సీపీఎం నాయకులు కావూరి వెంకటేశ్వరరావు, కువ్వారపు లక్ష్మణరావు, పొలాసి భాగ్యమ్మ, దేవల్ల రామారావు, గుంట్రు జయరాజు, కొలికపోగు రత్తయ్య, రాజేష్, మారేశ్వరి, మరియమ్మ, మద్దిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదు : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మంథని, ఆగస్టు 24 పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. ఆధునిక సెంట్రలైజ్డ్ కిచెన్‌లో గంటకు 10 వేల ఇడ్లీలు, 3 వేల దోసెలు, 5,600 పూరీలు తయారు చేసే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ వివిధ రకాల అల్పాహారం అందించేలా ప్రత్యేక మెనూ రూపొందించామని, వారానికి కనీసం మూడు సార్లు పాలు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో తొలుత కొడంగల్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, దాని అమలుతో విద్యార్థుల హాజరు 21 శాతం పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం కొడంగల్‌తో పాటు మధిరలోనూ ఈ పథకం

అమలవుతోందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో విద్యాశాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అల్పాహార పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం ఉచితంగా అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాప్‌లో బుకింగ్ కాక.. ఎరువులు అందక రైతుల అవస్థలు

సత్తుపల్లి ఆర్సి/ ఆగస్టు 24 సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలోని సొసైటీలో యూరియా కొరతపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్

ద్వారా తుంబూరు సొసైటీకి సంబంధించిన రైతులకు యూరియా బుక్ కావడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అయితే ఇతర సొసైటీలకు చెందిన రైతులు అదే యాప్‌లో యూరియా బుక్ చేసుకుంటే ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు.పంటలు వేసి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా బుకింగ్‌కు 5జీ ఫోన్ అవసరమని సొసైటీ సిబ్బంది చెబుతున్నారని, అయితే 5జీ ఫోన్‌లో ప్రయత్నించినా యూరియా బుకింగ్ కావడం లేదని మరికొందరు రైతులు వాపోతున్నారు.యూరియా కొరత సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించి, తుంబూరు సొసైటీ పరిధిలోని రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధా న్యత ఇచ్చి పరిష్కరించాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 4 (: ప్రజావాణి ఫిర్యాదులకుప్రాధాన్య త ఇచ్చి

వీలైనంత త్వరగా వాటి ని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లాకలె క్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమాని కి 14 ఫిర్యాదులు వ చ్చాయి. జి ల్లాలోని వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ఫిర్యాదు దా రులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు వి న్నవిస్తూ అర్జీలు స మర్పించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లా డుతూ.....ప్రజావాణి అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు.శాఖల వా రీగా ఆయా అర్జీల ను ఎప్పటిక ప్పుడు పరిశీలించి వెంటనే పరి ష్కరించాలని కలెక్టర్ శోధించా రు.ఈ కార్యక్ర మం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,డి.ఆర్.ఓ. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అ ధికారులు పాల్గొన్నారు

60 రోజులుగా కొనసాగుతున్న దీక్ష.... స్పందించని ప్రభుత్వం!

60 సర్వే నంబర్ 151పై ఇప్పటికీ ఎలాంటి హామీ లేదు సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించేది ఎప్పుడు?

చేవెళ్ల నియోజకవర్గం ఆగస్టు 24): మొయినాబాద్ : చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా పరిధిలోని మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్‌లో సర్వే నంబర్ 151కు సంబంధించిన సమస్యపై కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 60వ రోజుకు చేరుకుంది. రెండు నెలలుగా ప్రజలు శాంతియుతంగా తమ నిరసనను కొనసాగిస్తున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి కానీ సంబంధిత అధికారుల నుంచి కానీ ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉన్నప్పటికీ ఒక సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఏకంగా 60 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందనే ప్రశ్నకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజలు 60 రోజులుగా దీక్ష చేస్తుంటే సమస్యపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన స్పందన ఎందుకు రాలేదు? కనీసం నిరసనలో

పాల్గొంటున్న వారితో చర్చించి వారి సమస్యను తెలుసుకునే ప్రయత్నం ఎందుకు జరగలేదు? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. సర్వే నంబర్ 151 అంశంపై సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలి. అవసరమైతే జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, బాధితులు, స్థానికులతో చర్చించి సమస్య పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. ప్రజలు తమ సమస్యను చెప్పుకోవడానికి 60 రోజులుగా దీక్ష చేస్తుంటే.. అధికారులు స్పందించడానికి ఇంకా ఎంత సమయం కావాలి? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రజలు శాంతియుతంగా తమ నిరసనను కొనసాగిస్తున్న సమయంలోనే ప్రభుత్వం చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మరోవైపు 60 రోజులు గడిచినా ఎలాంటి హామీ రాకపోవడం పట్ల బాధితులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉందా? లేక ప్రతి సమస్య కోసం ప్రజలు నెలల తరబడి దీక్షలు చేయాల్సిందేనా? అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలోని ఈ సమస్యపై రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. సర్వే నంబర్ 151 సమస్యపై సమగ్ర విచారణ జరిపి నిరసనలో పాల్గొంటున్న వారితో చర్చించి, న్యాయబద్ధమైన పరిష్కారం చూపడంతో పాటు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు 60 రోజులుగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఇకనైనా ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి గడువుతో కూడిన కార్యాచరణ ప్రకటించాలి. 60 రోజులుగా దీక్ష కొనసాగుతోంది. ఇప్పటికీ హామీ లేదు.. సమస్యకు పరిష్కారం లేదు.. మరి ప్రభుత్వం స్పందించేది ఎప్పుడు? అనే ప్రశ్న ఇప్పుడు ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారుల ముందుంది. ప్రజల సమస్యను ఇకనైనా ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి అధికారులను క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి, 60 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ముగింపు పలకాలని బాధితులు, స్థానికులు కోరుతున్నారు.

వన మహోత్సవ లక్ష్యాలను సె ప్టెంబర్ చివరి నాటికి పూర్తి చే యాలి.

రేపు జిల్లా వ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కలు నాటే కా ర్యక్రమాలు నిర్వహించాలి......

మొక్కల సంరక్షణ, మనుగడ పై ప్రత్యేక దృష్టి సారించాలి.....

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దే వాదాయ శాఖ మంత్రి కొండా సు రేఖ....

నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 4 వన మహోత్సవంలో భాగంగా జి ల్లాలకు నిర్దేశించిన మొక్కలు నా టే లక్ష్యాలను సెప్టెంబర్ చివరినా టికి పూర్తి చేసేలా సమగ్ర కార్యా చరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం, వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలె క్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీ సీ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఈ వీడి యో కాన్ఫరెన్స్ కు హాజరయ్యా రు. ఈ సందర్భంగా మంత్రి కొండా సు రేఖ మాట్లాడుతూ... ప్రస్తుత సం వత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16. 06 కోట్ల మొక్కలు నాటాలని ల క్ష్యంగా నిర్దేశించ గా, ఇప్పటివర కు 9.06 కోట్ల మొక్కలు నాటిన ట్లు తెలిపారు. రేపు వన మహోత్సవం లో భా గంగా అన్ని జిల్లాల్లో భారీ స్థా యిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిం చి, ప్రజల్లో పర్యావరణ పరిరక్ష ణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రా నున్న రోజుల్లో వర్షాలు కురిసే అ వకాశం ఉన్న నేపథ్యంలో ఈ అ నుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎ త్తున మొక్కలు నాటాలనిమంత్రి సూచించారు. ప్రతి మండలం, గ్రా మం, పట్టణ ప్రాంతానికి స్పష్టమై న లక్ష్యాలు నిర్దేశించి, రేపటి కా ర్యక్రమాన్ని విజయ వంతం చే యాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థు లు, యువత, ప్రజాప్రతినిధుల ను పెద్ద సంఖ్యలో కార్యక్రమం లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎ మ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్ర జాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి, కార్యక్రమంలో పా ల్గొనేలా చూడాలని కలెక్టర్ల ను ఆదేశించారు. మొక్కలు నాటడం తో పాటు వా టి సంరక్షణకు ప్రత్యేక కార్యాచర ణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడ ను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటా లని ఆదేశించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాల

ని, అవసరమైన మొక్కలను స కాలంలో తరలించాలని సూచిం చారు.

అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అ ర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాల ని అన్నారు. దేవాలయాలు,పాఠ శాలలు,ప్రభుత్వ కార్యాలయాలు ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణా ల్లో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌక ర్యం కల్పించాలని, వన మహో త్సవ కార్యక్రమానికి విస్తృత ప్ర చారం కల్పించి, మీడియాను భా గస్వామ్యం చేయాలని మంత్రి ఆ దేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా అధికారులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు

తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఆర్ డి ఓ వెంకట్ రాములు, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, అటవీ శాఖ అధికారి గణేశ్, కమలుద్దీన్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్,బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ ఐ ఈ వో సుదర్శన్, మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమరభేరి..
పెద్దపల్లిలో కదం తొక్కిన వందలాది ఆటోలు

పెద్దపల్లి, ఆగస్టు 24 ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు.

ఆటో జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుంచి వందలాది ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగగా, అక్కడ ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేల ఆర్థిక సాయం, ఆటోనగర్ల ఏర్పాటు తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటోల నిరవధిక బంద్ కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా హైవే రోడ్ల దిగ్బంధం, 25న హైదరాబాద్ సచివాలయం ముట్టడి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆటో జేఏసీ జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్కే జబ్బర్, రాష్ట్ర నాయకుడు కాంపెల్లి శ్రీనివాస్, జిల్లా కో-కన్వీనర్లు బంధారపు శంకర్, బండ సురేష్, ఎస్కే జావీద్, రామగుండం ఇన్‌చార్జి మడిపెద్ది రమేష్, రామగుండం అధ్యక్షుడు ఎస్‌డీ బురహాన్, పాలకుర్తి అధ్యక్షుడు బెక్కం శంకర్, పెద్దపల్లి ఇన్‌చార్జి యాదగిరి శంకర్, పెద్దపల్లి మండల కన్వీనర్ ఈర్ల శంకర్, పెద్దపల్లి పట్టణ కన్వీనర్ గాండ్ల సత్యం, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు ర్యాలీలో పాల్గొన్నారు.

రైతు ఉద్యమానికి
సారంపల్లి మల్లారెడ్డి మృతి తీరని లోటు

జీవితాంతం ప్రజా పోరాటాలకు అంకితం.. సీపీఎం, రైతు సంఘం నేతల సంతాపం

సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 24(ప్రముఖ రైతు నేత, సీపీఎం సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ

కార్యదర్శివర్గ సభ్యుడు, అఖిల భారత కిసాన్ సభ మాజీ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి (90) మృతి పట్ల సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ, తెలంగాణ రైతు సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆయన మృతి చెందారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మోరంపూడి పాండురంగారావు, రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సారంపల్లి మల్లారెడ్డి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పేదలు, దళితుల భూముల పరిరక్షణ, భూసమస్యలు, సాగునీరు, వ్యవసాయ సంక్షోభం తదితర సమస్యలపై ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. సీపీఎం, రైతు సంఘం నిర్మాణంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు ఆయన విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై అనేక పుస్తకాలు రచించి ప్రజల్లో అవగాహన కల్పించిన మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయమని అన్నారు. సారంపల్లి మల్లారెడ్డి మృతి వామపక్ష, రైతాంగ ఉద్యమాలకు తీరని లోటని, ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సభ్యులు మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, మోరంపూడి గుదే రాము, వెంకటేశ్వరరావు, కాపా రమణ, చెరుకు శ్రీను, చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి భాస్కర్, సైదా రామకృష్ణ, వెంకటేశ్వరరావు, సంతోష్, కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. c

బూస శంకర్ గౌడ్ జమున దంపతుల
అంత్యక్రియల్లో పాల్గొన్న గౌడ సంఘం
మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్

మానకొండూర్ ఆగస్టు 24 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి : మాన కొండూరు సమీపంలో ఆదివారం

రాత్రి ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూసా శంకర్ గౌడ్ జమునల అంత్యక్రియల్లో గోపగోని నవీన్ గౌడ్ పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు దంపతుల మరణంతో బొమ్మకల్ లో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి ఈ కార్యక్రమంలో కరీంనగర్ గౌడ సంఘం అధ్యక్షులు బూస శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ బంధువులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సామాజిక న్యాయం,ఆత్మగౌరవం కోసం తహశీల్దార్‌కు సీపీఐ వినతి

నార్పల,ఆగస్టు 24 : పేదలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనుబంధ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నార్పల తహశీల్దార్ అరుణకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న పేదల వ్యతిరేక విధానాలపై ఈ నెల 6 నుంచి 15 వరకు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా సంక్షేమం,విద్య, వైద్యం, ఆహార భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల ఐరిస్ హాజరుతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,సకాలంలో కూలీ డబ్బులు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలను పక్కన పెట్టిందని,పేదలకు ఇళ్ల స్థలాలు, రూ.5 లక్షల ఇళ్ల నిర్మాణ సాయం ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. 22-ఏ నిబంధన కింద లక్షల ఎకరాల భూములను చేర్చి, అడంగల్, 1బీ రాకుండా చేయడం వల్ల పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని,అదే భూములను విండ్,సోలార్ కంపెనీలకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని,తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించి వలసలను అరికట్టాలని,ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.10,000 కరువు భృతి,ఉచిత నిత్యావసరాలు అందించాలని,పేద విద్యార్థుల విద్యా ఫీజులను తక్షణమే రద్దు చేయాలని,నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి రూ.5 లక్షల నిర్మాణ సాయం అందించాలని,22-ఏ భూముల సమస్యను పరిష్కరించి పేదలకు అడంగల్, 1బీ పత్రాలు మంజూరు చేయాలని,ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలోనే పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని మరియు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, సహాయ కార్యదర్శులు చాపల రామాంజి, సాకే సుధాకర్, నాయకులు నాగరాజు,నారాయణప్ప, సంజీవరాయుడు,కుల్లాయప్ప,పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ టీఆర్ఎస్ పార్టీ
ఆధ్వర్యంలో 500 గొడుగుల పంపిణీ

తెలంగాణ రక్షణ సేన పార్టీ అందరికీ రక్షణగా ఉంటుందిలి

టీఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు

చేవేళ్ల నియోజకవర్గం ఆగస్టు 2)మొయినాబాద్ : టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నాడు తోల్కట్ట, ఎత్ బార్ పల్లి, నక్కలపల్లి, గ్రామాలలో 500 గొడుగుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజవర్గం ఇన్చార్జి బేగరి రాజు, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి అన్వార్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రశీలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేనగా ఉండబోతుందని అన్నారు. పార్టీ పుట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందన్నారు. వర్షాకాలం లో పేద ప్రజలు జీవన ఉపాధి రీత్యా బయటికి వెళ్లినప్పుడు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ తెలంగాణ రక్షణ సేన గొడుగు తోడు ఉంటుందన్నారు. పార్టీ మీద అభిమానంతో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి సొంత డబ్బులతో 500 గొడుగులను ప్రింట్ చేయించినందుకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని టిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, చాకలి విక్రమ్, బొక్క సురేందర్ రెడ్డి, యండి యూనిస్, బొక్క రవీందర్ రెడ్డి, బొడ్డ భాస్కర్, రాపిక్, పాల్గొన్నారు.

శ్రీ బ్రహ్మసూత్ర మరకత
శివాలయంలో శ్రావణమాస శోభ

అన్నదానం నిర్వహించిన శంకర్‌పల్లి ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్

చేవెళ్ల నియోజకవర్గం ఆగస్టు 24 (శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన సంచాలీత శ్రీ రాజరాజేశ్వరి సమేత బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్, బుల్కాపురం శ్రీశైలం రెడ్డి, కోనాపురం వడ్ల నరసింహ చారి, మందపాటి సత్యనారాయణ రెడ్డి, కృపానంద్ (హైదరాబాద్), ఇంద్రసేన అనూష్ (చేవెళ్ల) అన్నదానం నిర్వహించారు. అన్నదాతలకు ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి గ్యాస్ డీలర్ శ్రీదేవి, రుక్మిణి జగదీశ్వర్ గౌడ్, సావిత్రి సత్యనారాయణ గౌడ్, రఘు లతా గౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాలను నిర్దేశిత గడువు లో పూర్తి చేయాలి.
-నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్. ప్రియాంక....

నారాయణపేట జిల్లా లో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమవా రం కలెక్టరేట్ లోని ప్రజా వాణి హా ల్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యక్రమాల ను నిర్దేశిత గడువులో పూర్తి చే యాలని పలుసూచనలు చేశారుఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడు తూ....ఆగస్టు 25న (మంగళవా రం) నిర్వ హించనున్న వన మ హోత్సవం కార్యక్రమంలో మండ ల స్థాయి, గ్రామ పంచాయతీ స్థా యి సిబ్బంది అందరూ తప్పనిస రిగా పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని సూచించా రు. విస్తృతంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైనచర్యలు చేపట్టాలనిఆదేశించారు అలాగే చేయూత పథకానికి సం బంధించి ఎంపీ డీ వో లు, ఎం పీ వో లు, పంచాయతీ కార్యదర్శు లు ఆగస్టు 31 వ తేదీ లోగా, సా ధ్య మైనంత వరకు అంతకంటే ముందుగానే అర్హులైనలబ్ధిదారు ల నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైనదరఖాస్తు లన్నింటి నీ సంబంధిత విండో ద్వారా నమోదు చేయాలని సూ చించారు. ఒంటరి మహిళలు, వి కలాంగులు,తలసిమియా, సికిల్ సెల్ ఎనీమియా, పైలేరియా, డి స్టోనియా తదితర అర్హత కలిగి న వారు కూడా ఈ పథకం ప్రయో జనం పొందేలా అధికారులు ప్ర త్యేక దృష్టి సారించాలని తెలిపా రు. అర్హత ఉన్న ఏ ఒక్కరూప్రభు త్వ ప్రయోజనాన్ని కోల్పోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. తహసీల్దార్లు ఆదాయ ధ్రువీ కరణ పత్రాలను వీలైనంత త్వర గా జారీ చేయాలని సూచించా రు. జిల్లా స్థాయి అధికారులు త మ పరిధిలోని డీ సీ హెచ్ బీ -- 2027కు సంబంధించిన డేటా సే కరణ, నమోదు ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని జి ల్లా కలెక్టర్ ఆదేశించారు. సంబం ధిత శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి సమాచారాన్ని పూర్తి స్థాయిలో నమోదు చేయా లని సూచించారు. వీటితో పాటు ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధిం చి ఏ పీ. వో లు, పాల్గొన్న వీ వో ఏ తమ పరిధిలోని పనులను వే గవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తా ను స్వయంగా ఉల్లాస్ కేంద్రాల ను సందర్శించి పనుల పురోగతి ని పరిశీలిస్తానని తెలిపారు. అ భ్యాసకుల శిక్షణ, అభ్యాస ప్రక్రి య పూర్తయిన అనంతరం అక్టో బర్ 2న గాంధీ జయంతి సంద ర్భంగా అభ్యాసకులకు సర్టిఫికె ట్లు అందజేసేలాఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు. పాఠశాల యూనిఫాంల తయారీ కి అందిన మెటీరియల్ ఏదైనా, వివో ఏ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ యూనిఫాంల కుట్టు ప నులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల కు అందించే అన్ని యూనిఫాం లు నిర్దేశిత నమూనా, కొలతలు, నాణ్యతా ప్రమాణాలకు అనుగు ణంగా ఉండేలా చెకింగ్ ప్ర క్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణ, భూ గర్భ జలాల పెంపుదలకు ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 5 వ్యవసాయ

చె రువుల పనులను చేపట్టి పూర్తి చేయడంతో పాటు,50 నుంచి 1 00 మంది వరకు కూలీలకు ఉపా ధి కల్పించేలా పనులను గుర్తించి అమలు చేయాలని ఆదేశించారుఅలాగే వీ బి జీ రామ్ జీ కింద అ నుమతించబడిన పనులను వేగ వంతం గా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు నీటి సంరక్షణ కు ఉపయోగపడే పనులకు ప్రా ధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యా లను అధికారులు బాధ్యతగా తీ సుకొని, గడువులోగా పూర్తి చేసే లా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశిం చారు.

భూ సర్వేలో రెవెన్యూ అధికారుల తీవ్ర అలసత్వం:
న్యాయం జరగకపోతే చావే శరణమంటూ బాధితుల సంచలన హెచ్చరిక!

?కాగజ్ నగర్ రెవెన్యూ డివిజన్‌లో అధికారుల కక్షసాధింపు చర్యలు.. నామమాత్రపు సర్వేతో సగం గొంతు కోస్తున్న వైనం.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనంపై

బాధితుల ఆవేదన!

కాగజ్ నగర్ ఆగస్టు 2+?కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల మండలం తాటినగర్ గ్రామానికి చెందిన పెరుగు కమలాబాయ్ మరియు పెరుగు కార్తీక్ కుటుంబం తమ భూ సమస్యపై అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తూ సంచలన ఆరోపణలు చేసింది. తమ భూమికి సంబంధించి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరుతూ బాధితులు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి కార్యాలయం, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆఫీసు, సీసీఎల్ఏ కమిషనర్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, కాగజ్ నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ ఆర్డిఓ అలాగే కాగజ్ నగర్ తహశీల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదులను సమర్పించినట్లు తెలిపారు.?అయితే, ఇంతటి ఉన్నత స్థాయి అధికారుల వద్ద కంప్లీట్ కాపీలు పెట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఏ ఒక్క అధికారి కూడా బాధితులకు సరైన న్యాయం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నామమాత్రంగా సర్వేలు నిర్వహించి, తమ గొంతు కోసేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా బాధితులు రెవెన్యూ అధికారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలను పైస్థాయి అధికారులకు పంపడం మానుకోవాలని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలోని సెక్షన్ల ప్రకారం.. తప్పుడు నివేదికలు రాసినా, తప్పుడు వాంగ్మూలాలు సృష్టించినా, తప్పుడు రిపోర్టులు పంపినా సంబంధిత అధికారులపై చట్టపరంగా కఠినమైన క్రిమినల్ కేసులు పెట్టిస్తామని హెచ్చరించారు.?తమకు ఇప్పటికైనా న్యాయం జరగకపోతే చావే శరణమని బాధితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తాము ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం లేదని, కేవలం తమ వద్ద ఉన్న సరైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమకు న్యాయం చేయడంలో విఫలమైతే, తమ చావుకు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.?ఈ వ్యవహారంపై రెవెన్యూ మరియు పోలీసు శాఖల ఉన్నతాధికారులు స్పందించి, నిజానిజాలను నిగ్గు తేల్చి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరోగ్యకరమైన కణాలకు నష్టం తగ్గేలా.. భారత శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ

భారత శాస్త్రవేత్తలు ఆర్‌కే-251 క్యాన్సర్ ఔషధం

క్యాన్సర్ కణాల్లోనే క్రియాశీలమయ్యేలా రూపకల్పన

ఆరోగ్యకరమైన కణాలపై ప్రభావం తగ్గించే లక్ష్యం

ట్రిపుల్-నెగెటివ్ రొమ్ము క్యాన్సర్‌పై మంచి ఫలితాలు

జీబ్రాఫిష్ పరీక్షల్లో లేని స్పష్టమైన విషపూరిత ప్రభావాలు

క్యాన్సర్ చికిత్సలో మరింత కచ్చితత్వం సాధించే దిశగా భారత శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. కణితి కణాల్లోనే క్రియాశీలమయ్యేలా రూపొందించిన 'స్మార్ట్' క్యాన్సర్ ఔషధాన్ని అభివృద్ధి చేశారు. ఆరోగ్యకరమైన కణాలపై ప్రభావాన్ని తగ్గించేలా ఈ మందును రూపొందించారు. ఈ పరిశోధనకు 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ' (ఐఏఎస్ఎస్‌టీ) శాస్త్రవేత్త డాక్టర్ అసిస్ బాలా నేతృత్వం వహించారు. ఐఐటీ గువాహటి శాస్త్రవేత్త డాక్టర్ కె.పీ. భబక్ సహకరించారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో ఐఏఎస్ఎస్‌టీ పనిచేస్తోంది. ఆర్‌కే-251గా పిలుస్తున్న ఈ ఔషధం సాధారణ కణజాలంలో పెద్దగా క్రియాశీలంగా ఉండదు. క్యాన్సర్ కణాల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం పనిచేయడం మొదలుపెడుతుంది. సాధారణ క్యాన్సర్ చికిత్సల్లో కణితి కణాలతో పాటు ఆరోగ్యకరమైన కణాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీంతో పలు దుష్ప్రభావాలు ఎదురవుతాయి. క్యాన్సర్ కణాల్లో సాధారణ కణాల కంటే రియాక్టివ్ ఆక్సిజన్ స్పీషీస్ (ఆర్‌ఓఎస్) స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇదే వ్యత్యాసాన్ని ఆర్‌కే-251లో శాస్త్రవేత్తలు ఉపయోగించారు. క్యాన్సర్ కణంలోకి మందు చేరినప్పుడు అధిక ఆర్‌ఓఎస్ స్థాయిలు ఔషధాన్ని క్రియాశీలం చేస్తాయి. ఆర్‌కే-251 క్రియాశీలమైన తర్వాత ఎన్‌బీడీహెక్సీ అనే శక్తిమంతమైన క్యాన్సర్ నిరోధక పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది కొన్ని క్యాన్సర్ కణాల మనుగడకు, చికిత్సను తట్టుకునే సామర్థ్యానికి కీలకమైన ప్రొటీన్లను లక్ష్యంగా చేసుకుంటుంది. దీంతో ఆరోగ్యకరమైన కణాలకు నష్టం తగ్గిస్తూ క్యాన్సర్ కణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రయోగశాల పరీక్షల్లో ట్రిపుల్-నెగెటివ్ రొమ్ము క్యాన్సర్ కణాలపై ఆర్‌కే-251 మంచి ప్రభావం చూపింది. ఆరోగ్యకరమైన కణాలపై మాత్రం ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. జీబ్రాఫిష్ పిండాలపై నిర్వహించిన పరీక్షల్లోనూ స్పష్టమైన విషపూరిత ప్రభావాలు కనిపించలేదు. అయితే ఆర్‌కే-251 ఇంకా ప్రయోగశాల దశలోనే ఉంది. ఇది ప్రస్తుతం రోగులకు అందుబాటులో లేదు. మనుషులపై ఉపయోగించే ముందు మరిన్ని భద్రతా పరీక్షలు, ప్రయోగశాల అధ్యయనాలు, క్లినికల్ ట్రయల్స్ అవసరం.

చిన్నారుల మందులపై కేంద్రం కీలక ఆదేశాలు.. నాలుగేళ్లలోపు పిల్లలకు ఆ మెడిసిన్ వాడొద్దు!

నాలుగేళ్ల లోపు చిన్నారులకు కొన్ని మందులపై కేంద్రం ఆంక్షలు

ఈ మందుల తయారీ, అమ్మకాలు, పంపిణీపై పరిమితులు

క్లోర్‌ఫెనిరమైన్, ఫినైల్‌ఫ్రైన్ ఉన్న ఎఫ్‌డీసీ మందులకు ఇది వర్తింపు

మందుల లేబుల్‌పై హెచ్చరిక తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశం

నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్ల లోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్, ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్‌తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై "ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా, తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్ల లోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధాలు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

ప్లాస్టిక్ స్టూల్ మధ్యలో రంధ్రం ఎందుకు ఉంటుంది?

స్టూల్స్ అతుక్కోకుండా గాలి బయటకు వెళ్లేందుకు రంధ్రం

నీరు నిల్వ కాకుండా ఉపయోగం

తయారీలో ప్లాస్టిక్ సమానంగా చల్లబడేందుకు సహాయం

ప్లాస్టిక్ వినియోగం, తయారీ ఖర్చు తగ్గింపు

స్టూల్ డిజైన్, బరువు పంపిణీలోనూ పాత్ర

దుకాణాల్లో, హోటళ్లలో, ఫంక్షన్లలో ప్లాస్టిక్ స్టూల్స్ కనిపించడం సర్వ సాధారణం. అయితే వాటి మధ్యలో ఉండే చిన్న రంధ్రం ఎందుకు ఉంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? అది కేవలం స్టూల్‌ను పట్టుకుని తీసుకెళ్లడానికి లేదా డిజైన్ కోసమే కాదట. దాని వెనుక పలు ప్రయోజనాలు ఉన్నాయి.

ఒకదానిపై ఒకటి పెట్టినప్పుడు

ప్లాస్టిక్ స్టూల్స్‌ను స్థలం ఆదా చేసేందుకు ఒకదానిపై ఒకటి పేర్చుతుంటారు. ఇలా చేసినప్పుడు వాటి మధ్య గాలి చిక్కుకొని సక్షన్ లేదా వాక్యూమ్ ప్రభావం ఏర్పడే అవకాశం ఉంటుంది. దీంతో స్టూల్స్‌ను విడదీయడం కష్టమవుతుంది. మధ్యలోని రంధ్రం ద్వారా గాలి బయటకు వెళ్లి, ఈ సమస్య తగ్గుతుంది.

తయారీ ప్రక్రియలోనూ ఉపయోగమే..

ప్లాస్టిక్ స్టూల్స్‌ను సాధారణంగా ఇంజెక్షన్ మోల్డింగ్ పద్ధతిలో తయారు చేస్తారు. పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ ఒకేచోట ఉండటం వల్ల చల్లబడే సమయంలో అసమానతలు ఏర్పడి, వంకరలు లేదా ఇతర లోపాలు రావచ్చు. అందుకే రంధ్రాలు, మందంతో ఉన్న భాగాలు, బలాన్ని పెంచే రిబ్స్‌ను డిజైన్‌లో ఉపయోగిస్తారు.

నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ..

బయట, బాత్రూమ్‌లో లేదా శుభ్రం చేసే సమయంలో స్టూల్‌పై నీరు నిలిచిపోవచ్చు. మధ్యలోని రంధ్రం ద్వారా నీరు బయటకు వెళ్లిపోతుంది. దీంతో స్టూల్‌ను కడగడం, ఆరబెట్టడం కూడా సులభమవుతుంది.

ఖర్చు తగ్గింపు

ప్లాస్టిక్ స్టూల్స్‌ను భారీ సంఖ్యలో తయారు చేస్తారు. ఒక్కో స్టూల్‌లో కొద్దిపాటి ప్లాస్టిక్‌ను తగ్గించినా, పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే సమయంలో గణనీయమైన ముడిసరుకు, తయారీ ఖర్చు ఆదా అవుతుంది. అవసరం లేని చోట ప్లాస్టిక్‌ను తొలగిస్తూ, మిగతా డిజైన్ ద్వారా తగిన బలాన్ని అందించేలా తయారు చేస్తారు.

బలానికి కూడా డిజైన్ పాత్ర

మధ్యలో రంధ్రం ఉండటం వల్ల ప్రతి స్టూల్ ఆటోమేటిక్‌గా మరింత బలంగా మారుతుందని చెప్పలేం. స్టూల్ ఆకారం, ప్లాస్టిక్ మందం, సపోర్టింగ్ రిబ్స్ వంటి అంశాలు బరువును ఎలా పంపిణీ చేస్తాయన్నదే ముఖ్యమైన విషయం. అంటే రంధ్రం పరిమాణం, స్టూల్ మొత్తం డిజైన్‌ను బట్టి దాని నిర్మాణపరమైన ప్రయోజనం ఉంటుంది.

తిన్నది వంటపట్టడం లేదా?

రోజూ ఇలా చేయండి!

ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు

ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినాలి

భోజనానికి, నిద్రకు మధ్య కనీసం రెండు గంటల విరామం అవసరం

తిన్న వెంటనే కాసేపు నెమ్మదిగా నడవడం జీర్ణక్రియకు మేలు

తగినంత నీరు తాగడం, మితంగా తినడం చాలా ముఖ్యం

ఇళ్లలో, వ ం న ం తీసుకునే ఆహారం శరీరానికి శక్తినివ్వాలి. కానీ, ఆధునిక జీవనశైలిలో చాలామందికి తిన్నది సరిగ్గా జీర్ణం కాక గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయి. మనం తినే పద్ధతిలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ఇబ్బందులను సులభంగా అధిగమించవచ్చు. తిన్న ఆహారం సక్రమంగా వంటపట్టి, శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం.

1. నెమ్మదిగా నమిలి తినడం

జీర్ణప్రక్రియ కడుపులో కాదు, నోట్లోనే మొదలవుతుంది. ఆహారాన్ని ఎంత బాగా నమిలితే, లాలాజలంలోని ఎంజైమ్‌లతో అంత బాగా కలిసి చిన్న ముక్కలుగా మారుతుంది. దీనివల్ల కడుపుపై భారం తగ్గి, జీర్ణక్రియ సులభమవుతుంది. చాలామంది హడావుడిగా, సరిగ్గా నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల పెద్ద ఆహార ముక్కలను అరిగించడానికి జీర్ణాశయం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఫలితంగా అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ప్రతి ముద్దను కనీసం 20 నుంచి 30 సార్లు నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ఇది త్వరగా కడుపు నిండిన భావన కలిగించి, అతిగా తినడాన్ని కూడా నియంత్రిస్తుంది.

2. సమయపాలన పాటించడం

మన శరీరానికి ఒక జీవ గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల, ఆ సమయానికి జీర్ణరసాలు సక్రమంగా విడుదలై జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. సమయం కాని సమయాల్లో తినడం, భోజనం మానేయడం జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ముఖ్యంగా, తిన్న వెంటనే నిద్రపోవడం లేదా వ్యాయామం చేయడం వంటివి అస్సలు మంచిది కాదు. భోజనం తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట వీలైనంత త్వరగా భోజనం చేయడం అత్యంత ముఖ్యమైన అలవాటు. దీనివల్ల జీర్ణవ్యవస్థకు రాత్రంతా దాదాపు 10 నుంచి 12 గంటల పాటు పూర్తి విశ్రాంతి లభిస్తుంది.

3. సరైన మోతాదులో ఆహారం, నీరు

శరీరానికి నీరు చాలా అవసరం. కానీ భోజనం చేసేటప్పుడు ఎక్కువగా నీరు తాగితే, జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే భోజనానికి అరగంట ముందు, తిన్న అరగంట తర్వాత నీళ్లు తాగడం ఉత్తమమైన పద్ధతి. అలాగే, కడుపు బిగిసేలా తినకుండా, కాస్త ఖాళీ ఉంచుకొని మితంగా తినాలి. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం జీర్ణాశయంపై తీవ్ర ఒత్తిడిని పెంచి, అజీర్ణానికి దారితీస్తుంది.

ఈ మూడు సాధారణ అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఎలాంటి మందులు లేకుండానే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

తాతయ్య, నాన్నమ్మ కథలు చెబితే పిల్లలకు

ఇన్ని ప్రయోజనాలా? సైన్స్ చెబుతున్న 3 విషయాలు

తాతయ్య, నాన్నమ్మల దగ్గర కూర్చొని వాళ్ల చిన్ననాటి కథలు వినడం పిల్లలకు ఓ మధురమైన జ్ఞాపకం. కుటుంబంలో జరిగిన సంఘటనలు, తల్లిదండ్రుల చిన్ననాటి అనుభవాలు, కష్టాలను ఎలా ఎదుర్కొన్నారనే విషయాలు పిల్లల ఆలోచనా విధానంపై కూడా ప్రభావం చూపుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఇతరులతో అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఉపయోగపడతాయి.

1. 'నేను ఎవరు?' అనే భావన బలపడుతుంది

పిల్లలు తమ గురించి తెలుసుకునే క్రమంలో కుటుంబ కథలకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబంలో జరిగిన విషయాలను పిల్లలకు పెద్దలు చెప్పినప్పుడు తమ కుటుంబ నేపథ్యం, తమ తల్లిదండ్రుల అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాల గురించి పిల్లలకు తెలుస్తుంది. ఉదాహరణకు.. 'మీ అమ్మ కూడా చిన్నప్పుడు స్కూల్‌కి వెళ్లడానికి భయపడేది' అని అమ్మమ్మ చెబితే.. తనకే ఎదురవుతున్న సమస్య కాదని పిల్లలకు అర్థమవుతుంది. ఇలాంటి కథలు కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని, నేను అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంటుంది.

2. భాషా నైపుణ్యాలు

కథలు వినేటప్పుడు పిల్లలు కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు వింటారు. ఒక సంఘటన మొదలై.. దాని తర్వాత ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి వారు శ్రద్ధగా వినాలి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కథలను అర్థం చేసుకునే సామర్థ్యానికి పదజాలం, వ్యాకరణ పరిజ్ఞానం కీలకమని పరిశోధనలు సూచిస్తున్నాయి. తాతయ్య, నాన్నమ్మలు చెప్పే భిన్నమైన కథలు పిల్లలకు కొత్త పదాలు, కొత్త అనుభవాలను పరిచయం చేయగలవు.

3. భావోద్వేగాలను అర్థం చేసుకోవడం

తాతయ్య లేదా నాన్నమ్మ ఒకప్పుడు తాము ఎదుర్కొన్న భయం, నిరాశ, సంతోషం లేదా వైఫల్యం గురించి చెప్పినప్పుడు పిల్లలు కేవలం కథ వినడం మాత్రమే చేయరు. 'అప్పుడు మీకు ఎలా అనిపించింది?', 'తర్వాత ఏం చేశారు?' అంటూ ప్రశ్నలు అడుగుతారు. దీంతో ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, తమ అనుభవాలతో పోల్చుకోవడం వంటి సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. తాతయ్య, నాన్నమ్మలతో ఏర్పడే ఆప్యాయమైన అనుబంధం కూడా పిల్లల సామాజిక నైపుణ్యాలకు మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

అసలు కథలో ఉన్న మ్యాజిక్ ఇదే..

తాతయ్య, నాన్నమ్మ కథలు పిల్లలకు పెద్ద జీవిత పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు. వాళ్లు చిన్నప్పుడు చేసిన అల్లరి, ఎదుర్కొన్న కష్టం, మొదటి ఉద్యోగం, స్కూల్ అనుభవం.. ఇలా ఏ చిన్న జ్ఞాపకమైనా పిల్లలకు విలువైనదే. అందుకే వాళ్లు కథ చెబుతున్నప్పుడు ఫోన్ పక్కన పెట్టి పిల్లలను కాసేపు విననివ్వండి. ఏళ్ల తర్వాత పిల్లల మనసులో నిలిచిపోయేది పెద్దలు చెప్పిన ఉపదేశం కాకపోవచ్చు.. తమ పక్కనే కూర్చొని తాతయ్య, నాన్నమ్మ చెప్పిన ఆ చిన్న కథే కావచ్చు.

యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

యూపీలో ఓ జడ్జి నాలుగు నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి

ముజఫర్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ తీర్పులు

న్యాయవాది హత్య, దోపిడీ వంటి 10 తీవ్రమైన కేసుల్లో ఈ శిక్షలు ఖరారు

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది. ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు. ఇటీవల ఆగస్టు 12న, 1999 నాటి కిడ్నాప్, హత్య కేసులో షానవాజ్‌కు, ఆగస్టు 13న షామ్లీ జిల్లాలో జరిగిన పవన్ కుమార్ హత్య కేసులో నలుగురికి ఉరిశిక్ష విధిస్తూ ఆయన తీర్పునిచ్చారు. జడ్జి దివాకర్ గతంలో బరేలీలో పనిచేస్తున్న సమయంలోనూ 13 మందికి మరణశిక్ష విధించిన చరిత్ర ఉంది. దీంతో ఆయన ఇప్పటివరకు తన పదవీ కాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లయింది. 2022లో వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశాలు జారీ చేసి జడ్జి రవికుమార్ దివాకర్ దేశవ్యాప్త గుర్తింపు పొందారు. అయితే, సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షలు అమలు కావాలంటే నిబంధనల ప్రకారం హైకోర్టు వాటిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. అలాగే, ఈ తీర్పులను సవాలు చేస్తూ నిందితులకు సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది.

ఇల్లు, పిల్లల చదువుకే రూ.7 లక్షలు..

చైనాలో భారతీయ కుటుంబం ఖర్చు వైరల్!

షాంఘైలో నెలకు రూ.9.81 లక్షల ఖర్చు

ఇంటి అద్దెకే నెలకు రూ.3.5 లక్షలు

పిల్లల స్కూల్ ఫీజు రూ.3.5 లక్షలు

కిరాణాకు నెలకు రూ.70,750 ఖర్చు

చైనాలో జీవితం అంటే తక్కువ ఖర్చుతోనే సాగిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ షాంఘైలో ఉంటున్న ఓ భారతీయ కుటుంబం నెలవారీ ఖర్చులు మాత్రం అందుకు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. నలుగురు సభ్యులున్న ఆ కుటుంబం నెలకు దాదాపు రూ.9.81 లక్షలు ఖర్చు చేస్తోంది. అద్దె, పిల్లల చదువు, కిరాణా, ఇంటి పనివాళ్లు, వినోదం ఇలా పలు ఖర్చులను ఆ కుటుంబానికి చెందిన అదితి శర్మ సోషల్ మీడియాలో వివరించారు. అదితి శర్మ కుటుంబం షాంఘైలోని ఇంటి అద్దెకు నెలకు 25,000 యువాన్లు చెల్లిస్తోంది. మన కరెన్సీలో ఇది దాదాపు రూ.3.5 లక్షలు. పిల్లలు అంతర్జాతీయ పాఠశాలలో చదువుతున్నారు. వారి చదువుకు కూడా నెలకు మరో 25,000 యువాన్లు, అంటే సుమారు రూ.3.5 లక్షలు ఖర్చవుతున్నాయి. కుటుంబం నెలవారీ బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఈ రెండు ఖర్చులకే వెళ్తోంది. కిరాణా సరుకులకు నెలకు దాదాపు 5,000 యువాన్లు ఖర్చవుతున్నాయి. అంటే సుమారు రూ.70,750. ఇంటి పనుల కోసం పెట్టుకున్న సిబ్బందికి నెలకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్నారు. విద్యుత్, నీరు, ఇతర యుటిలిటీ ఖర్చులకు సుమారు రూ.21,230 వెచ్చిస్తున్నారు. ప్రజా రవాణాకు మరో రూ.10 వేల వరకు ఖర్చవుతోంది. పిల్లల వినోదం, అదనపు కార్యక్రమాల కోసం నెలకు మరో 1,500 యువాన్లు ఖర్చు చేస్తున్నారు. బయట తినడం, షాపింగ్‌కు సుమారు 4,000 యువాన్లు, అంటే రూ.56,650 వరకు వెచ్చిస్తున్నారు. ఇలా అన్ని ఖర్చులు కలిపితే నెలకు దాదాపు రూ.9,81,860 అవుతున్నాయని అదితి తెలిపారు. అయితే ఈ మొత్తాన్ని షాంఘైలో ప్రతి కుటుంబానికి వర్తించే ఖర్చుగా చూడొద్దని ఆమె స్పష్టం చేశారు. తమ జీవనశైలి, పిల్లలు చదివే స్కూల్, ఉండే ప్రాంతం, ఇంటి అద్దె ఆధారంగా ఖర్చులు మారుతాయని చెప్పారు. తమకు ఎలాంటి ప్రవాస భత్యం రావడం లేదని, వైద్య బీమా మాత్రం 100 శాతం వైద్య ఖర్చులను కవర్ చేస్తుందని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు స్పందించారు. షాంఘై, బీజింగ్ వంటి పెద్ద నగరాల్లో అద్దెలు, అంతర్జాతీయ పాఠశాలల ఫీజులు భారీగా ఉంటాయని కొందరు పేర్కొన్నారు. చైనాలోని చిన్న నగరాలతో పోలిస్తే ఈ నగరాల్లో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉంటుందని మరికొందరు తెలిపారు.

ఏపీలో సుజ్లాన్ భారీ విస్తరణ..

రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

రాయదుర్గంలో సుజ్లాన్ కొత్త బ్లేడ్ ఉత్పత్తి లైన్‌కు రేపు శ్రీకారం

రూ.10 వేల కోట్లతో 1325 మెగావాట్ల విండ్ ప్రాజెక్టుల ఏర్పాటు

కొత్త ప్రాజెక్టుల ద్వారా 4 వేల మందికి ఉపాధి అవకాశాలు

2030 నాటికి ఏపీలో 5 వేల మెగావాట్ల ప్రాజెక్టుల స్థాపన లక్ష్యం

పవన విద్యుత్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సుజ్లాన్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను భారీగా విస్తరిస్తోంది. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో రూ.10,000 కోట్ల పెట్టుబడితో కొత్త విండ్ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన నా144 కొత్త బ్లేడ్ ఉత్పత్తి లైన్‌ను రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రారంభించనున్నారు. రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్లు మండలం హులికెర గ్రామంలో ఈ కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేశారు. సుజ్లాన్ చేపట్టనున్న 1325 మెగావాట్ల సామర్థ్యం గల ఈ విండ్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉపాధి లభించనుంది. రేపు (ఆగస్టు 25) మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ఈ బ్లేడ్ ఉత్పత్తి లైన్ అధికారికంగా ప్రారంభం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో సుజ్లాన్ సంస్థకు ఇప్పటికే బలమైన పునాదులు ఉన్నాయి. 2004లో రాష్ట్రంలో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 1700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా కొనసాగుతోంది. అనంతపురం జిల్లాలోనే ఇప్పటివరకు రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టి, 2,200 మందికి ఉద్యోగాలు కల్పించింది. ఉరవకొండ నియోజకవర్గంలోని ఇప్పూరులో రోటర్ బ్లేడ్ తయారీ యూనిట్‌ను కూడా నిర్వహిస్తోంది. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా, 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించాలని సుజ్లాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. ఉరవకొండ, విజయవాడలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 12,000 మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోంది. వీరిలో 25 శాతం మహిళలు ఉండటం గమనార్హం. దేశీయ పవన విద్యుత్ మార్కెట్‌లో సుజ్లాన్ దాదాపు 33 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో స్థాపితమైన ప్రతి మూడు విండ్ టర్బైన్లలో ఒకటి సుజ్లాన్ తయారీ కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 20 గిగావాట్ల పవన విద్యుత్ స్థాపన మైలురాయిని దాటిన తొలి భారతీయ కంపెనీగా కూడా సుజ్లాన్ రికార్డు సృష్టించింది. ఈ తాజా ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోనుంది.

2026లో సోషల్ మీడియా ఇలా మారిపోతోంది..

మీరు చూస్తున్నదంతా మునుపటిలా ఉండదు!

పర్ఫెక్ట్ కంటే సహజమైన కంటెంట్‌కు ఆదరణ

చిన్న క్రియేటర్లకూ వైరల్ అయ్యే అవకాశం

సోషల్ మీడియాలోనే సమాచారం వెతుకుతున్న యూజర్లు

ఏఐ కంటే హ్యూమన్ టచ్‌కు పెరుగుతున్న విలువ

షాపింగ్ నిర్ణయాలపై సోషల్ మీడియా ప్రభావం

సోషల్ మీడియా ప్రతి ఏడాది కొత్తగా మారుతోంది. ఒకప్పుడు అందమైన ఫొటోలు, ట్రెండింగ్ పాటలు, భారీ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలే ఎక్కువగా కనిపించేవారు. ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. సాధారణంగా తీసిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. లక్షలాది మంది ఫాలోవర్లు లేకపోయినా చిన్న క్రియేటర్లు పెద్ద ఆడియన్స్‌ను సంపాదించుకుంటున్నారు. అంతేకాదు.. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం టైమ్‌పాస్ కోసం చూసే వేదికగా కాకుండా సమాచారం వెతకడానికి, వస్తువులు కొనడానికి, కొత్త ప్రదేశాలు తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతోంది. 2026లో సోషల్ మీడియాను మార్చుతున్న ఐదు ముఖ్యమైన ట్రెండ్స్ ఇవే.

రియల్ లైఫ్‌కు ప్రాధాన్యం

ప్రతి ఫొటోను పర్ఫెక్ట్‌గా చూపించాలనే ఆలోచన క్రమంగా తగ్గుతోంది. కొంచెం బ్లర్‌గా ఉన్న ఫొటో, ఒక్క టేక్‌లో తీసిన వీడియో, సహజంగా మాట్లాడిన మాటలు కూడా ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మరీ ఎక్కువగా ప్లాన్ చేసిన కంటెంట్ కంటే నిజ జీవితానికి దగ్గరగా కనిపించే పోస్టులకు ఆదరణ పెరుగుతోంది. క్రియేటర్లు తమ జీవితంలోని చిన్న చిన్న లోపాలను కూడా చూపిస్తున్నారు. అంటే సోషల్ మీడియాలో 'పర్ఫెక్ట్ లైఫ్' కంటే 'రియల్ లైఫ్'కు ప్రాధాన్యం పెరుగుతోంది.

లక్షల ఫాలోవర్లు లేకపోయినా..

గతంలో సోషల్ మీడియాలో గుర్తింపు రావాలంటే భారీ ఫాలోయింగ్ ఉండాలి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. రికమెండేషన్ ఆధారిత ఫీడ్స్ వల్ల చిన్న క్రియేటర్లు కూడా ఒక్క పోస్టుతో వేలాది మందికి చేరుతున్నారు. ఇప్పటికే ఫేమస్ అయిన వ్యక్తుల కంటే కొత్తగా వచ్చినవారికీ వైరల్ అయ్యే అవకాశం పెరిగింది. కొన్నిసార్లు రోజుల తరబడి కష్టపడి తయారు చేసిన వీడియో కంటే సరదాగా తీసిన చిన్న క్లిప్ ఎక్కువగా వైరల్ అవుతోంది.

సోషల్ మీడియాలోనే సమాధానాలు!

రెస్టారెంట్ ఎలా ఉంది? ఏ హోటల్ బాగుంటుంది? ఏ స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కొనాలి? జైపూర్‌లో రెండు రోజుల్లో ఏం చూడాలి? ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడు చాలామంది సోషల్ మీడియాలోనే సమాధానాలు వెతుకుతున్నారు. ముఖ్యంగా వీడియోల ద్వారా నిజమైన అనుభవాలు తెలుసుకోవడం ప్రజలకు ఆసక్తిగా మారింది. ఒక రెస్టారెంట్ పేరు తెలుసుకోవడం మాత్రమే కాదు.. అక్కడి వాతావరణం, ఫుడ్, ధరలు ఎలా ఉన్నాయో కూడా వీడియోల్లో చూసి నిర్ణయం తీసుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియా క్రమంగా సెర్చ్ ఇంజిన్‌లా మారుతోంది.

ఏఐ కంటెంట్ పెరిగే కొద్దీ..

ఏఐతో ఫొటోలు, వీడియోలు, క్యాప్షన్లు, స్క్రిప్టులు క్షణాల్లో తయారవుతున్నాయి. దీంతో కంటెంట్ తయారు చేయడం చాలా సులభమైంది. కానీ అందరూ ఒకే రకమైన ఏఐ టూల్స్ ఉపయోగిస్తుండటంతో కేవలం అందంగా కనిపించే కంటెంట్ ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకోకపోవచ్చు. వ్యక్తిగత అనుభవం, ప్రత్యేకమైన హాస్యం, సహజమైన మాటతీరు, చిన్న చిన్న పొరపాట్లు కంటెంట్‌కు ప్రత్యేకతను ఇస్తున్నాయి. ఏఐ పోస్టును తయారు చేయగలదు.. కానీ దానిపై ఆసక్తి కలిగించే వ్యక్తిత్వాన్ని మాత్రం ఇవ్వలేదు.

సోషల్ మీడియా నుంచి షాపింగ్ వరకు..

సోషల్ మీడియాలో చూసిన వస్తువును కొనడం ఇప్పుడు చాలా సాధారణంగా మారుతోంది. ఒకరు వేసుకున్న షూస్ నచ్చితే అవి ఎక్కడ దొరుకుతాయో తెలుసుకుంటున్నారు. ఒక మేకప్ ప్రొడక్ట్ లేదా గ్యాడ్జెట్ ఎలా పనిచేస్తుందో క్రియేటర్ వీడియోలో చూసి కొనుగోలు చేస్తున్నారు. అందుకే క్రియేటర్లు ఇప్పుడు వినోదం అందించడంతో పాటు కొనుగోలు నిర్ణయాలపై కూడా ప్రభావం చూపుతున్నారు. అయితే ప్రతి సిఫార్సు నిజాయతీగా ఉంటుందని భావించకూడదు. వినోదం, ప్రచారం, షాపింగ్.. ఈ మూడింటి మధ్య ఉన్న గీతలు మరింత చెరిగిపోతున్నాయి.

మోదీ-ట్రంప్ భేటీలో ప్రశ్నలొద్దని కోరిన భారత్

మోదీ పక్కనే ఉండగా.. ట్రంప్ చేసిన ఆ ఒక్క పని.. అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు

తొలుత భారత అభ్యర్థనకు అంగీకరించిన ట్రంప్

భేటీ తర్వాత ఆ విషయం మర్చిపోయిన అమెరికా అధ్యక్షుడు

భేటీ తర్వాత మీడియా నుంచి ప్రశ్నలు ఆహ్వానించిన ట్రంప్

ఈ విషయాన్ని వెల్లడించిన అమెరికా రాయబారి సెర్జియో గోర్

పారిస్ సమీపంలో జరిగిన మోదీ-ట్రంప్ భేటీ ప్రశ్నల పర్వంగా మారడం వెనుక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మీడియా ఉండొచ్చు కానీ ప్రశ్నలు అడగకూడదని భారత్ కోరిందట. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలుత అంగీకరించారట. అయితే సమావేశం ప్రారంభమైన తర్వాత ఆ విషయం మర్చిపోయి స్వయంగా మీడియాను ప్రశ్నలకు ఆహ్వానించారని అమెరికా రాయబారి సెర్జియో గోర్ వెల్లడించారు.

భారత్ పెట్టిన ఒక్క అభ్యర్థన

ఫ్రాన్స్‌లో జూన్ 17న జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ట్రంప్ సమావేశమయ్యారు. భేటీకి ముందు అమెరికా విదేశాంగ ప్రతినిధితో భారత విదేశాంగ శాఖ ఓ అభ్యర్థన చేసిందని గోర్ తెలిపారు. మీడియాను అనుమతించవచ్చు కానీ పూర్తి స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ వద్దన్నదే ఆ అభ్యర్థన అని చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్‌నకు చెప్పగా.. ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన అంగీకరించారని గోర్ తెలిపారు.

'ఎనీ క్వశ్చన్స్?'తో మారిన సీన్

సమావేశం ప్రారంభమైంది. దాదాపు 50 కెమెరాల మధ్య మోదీ, ట్రంప్ తమ ప్రారంభ ప్రసంగాలు చేశారు. ఆ తర్వాత ట్రంప్ ఒక్కసారిగా మీడియా వైపు తిరిగి.. "ఏమైనా ప్రశ్నలు ఉన్నాయా?" అని అడిగారని గోర్ చెప్పారు.

అంతే.. అనుకున్న పరిమిత మీడియా కార్యక్రమం పూర్తి స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్‌గా మారిపోయింది. దాదాపు 45 నిమిషాల పాటు ప్రశ్నల పరంపర సాగిందని తెలిపారు. సమావేశంలోని పలు అంశాలు చర్చకు వచ్చాయని చెప్పారు.

సముద్ర భద్రతపై మోదీ ప్రస్తావన

ఈ భేటీకి ముందు హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకాదళ దాడిలో ముగ్గురు భారత నావికులు మరణించారు. దీంతో అక్కడ పనిచేస్తున్న భారతీయ నావికుల భద్రత అంశాన్ని ట్రంప్ దృష్టికి మోదీ తీసుకెళ్లారు. హర్మూజ్ ప్రాంత పరిస్థితులు, భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపైనా ఇద్దరు నేతలు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్న సమయంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు దేశాలు ఒప్పందానికి చాలా దగ్గరగా వచ్చాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.

13 ఏళ్ల కెరీర్ పై రాశీ ఖన్నా ఏమన్నారంటే...!

సినీ రంగంలో 13 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న నటి రాశీ ఖన్నా

'మద్రాస్ కేఫ్' చిత్రంతో తన కెరీర్ ప్రారంభమైందని వెల్లడి

పనిని అదృష్టంగా భావించడం వల్లే సమయం తెలియలేదన్న రాశీ

ప్రస్తుతం 'ఫర్జీ 2' వెబ్ సిరీస్ చిత్రీకరణలో బిజీగా ఉన్న నటి

రజనీకాంత్, అక్షయ్ కుమార్ సరసన రాబోయే చిత్రాల్లో నటించనున్న వైనం

ప్రముఖ నటి రాశీ ఖన్నా భారత చిత్ర పరిశ్రమలో తన 13 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2013లో 'మద్రాస్ కేఫ్' చిత్రంతో నటిగా అరంగేట్రం చేసిన ఆమె, అప్పటి నుంచి సమయం చాలా వేగంగా గడిచిపోయిందని అన్నారు. పనిని ఎల్లప్పుడూ ఒక అదృష్టంగా భావించడం వల్లే తనకు అలా అనిపించిందని పేర్కొన్నారు. ఇటీవల '120 బహదూర్' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన రాశీ, తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, "పదమూడేళ్లు సుదీర్ఘ సమయం. కానీ, పనిని ఎప్పుడూ ఒక అదృష్టంగానే భావించాను కాబట్టి సమయం తెలియలేదు. 'మద్రాస్ కేఫ్' రోజుల్ని గుర్తుచేసుకుంటే, నా ప్రయాణం ఎందుకు మొదలైందో తెలుస్తుంది. నేను చెప్పాలనుకున్న కథలకు ఆ సినిమా అవకాశం ఇచ్చింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. 'మద్రాస్ కేఫ్' తర్వాత ఆమె కెరీర్ వేగం పుంజుకుంది. తొలి సినిమా నుంచే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాశీ ఖన్నా, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో విజయవంతంగా రాణిస్తున్నారు. విభిన్న భాషల్లో నటించడం కేవలం యాదృచ్ఛికం కాదని, స్పష్టమైన ప్రణాళికతోనే బహుభాషా నటిగా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు పొందారని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫర్జీ' వెబ్ సిరీస్ రెండవ సీజన్‌లో ఆమె నటిస్తున్నారు. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో ఆమె ఆర్‌బీఐ అధికారిణి మేఘా వ్యాస్ పాత్రను మరోసారి పోషించనున్నారు. దీనితో పాటు, సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా రాబోతున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'లోనూ, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ హీరోగా అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న కామెడీ డ్రామాలోనూ ఆమె హీరోయిన్‌గా కనిపించనున్నారు.

'శుక్రాచార్యుడి యుద్ధరావం'..

'శు ప్రశాంత్ వర్మ

'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్

హనుమాన్ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న 'మహాకాళి'

అసుర గురువు శుక్రాచార్యుడి పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా

'నేడు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రబృందం

2027 జనవరి 8న పాన్-ఇండియా స్థాయిలో సినిమా విడుదల

ప్రశాంత్ వర్మ క్రియేటర్‌గా, పూజ కొల్లూరు దర్శకత్వంలో నిర్మాణం

బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తన సినిమాటిక్ యూనివర్స్ (గాఎజఖ) నుంచి మరో భారీ చిత్రాన్ని అందిస్తున్నారు. 'మహాకాళి' అనే టైటిల్‌తో రానున్న ఈ చిత్రం నుంచి 'శుక్రాచార్యుడి యుద్ధరావం' పేరుతో ఫస్ట్ గ్లింప్స్‌ను సోమవారం విడుదల చేశారు. ఇందులో రాక్షసుల గురువు శుక్రాచార్యుడి పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా నటిస్తున్నారు.

తాజాగా విడుదల చేసిన ఈ గ్లింప్స్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. 'THE END BEGINS' (అంతం మొదలవుతుంది) అనే ట్యాగ్‌లైన్‌తో, గంభీరమైన వాతావరణంలో అక్షయ్ ఖన్నా లుక్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకుంటున్నాయి. హనుమాన్ ప్రపంచానికి కొనసాగింపుగా వస్తున్న ఈ చిత్రంలో అసుర గురువు శుక్రాచార్యుడి పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో ఈ గ్లింప్స్ స్పష్టం చేస్తోంది. ప్రశాంత్ వర్మ మార్క్ విజువల్స్, సౌండ్ డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ కథ, కాన్సెప్ట్ అందిస్తూ క్రియేటర్‌గా వ్యవహరించగా, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆర్‌కేడీ స్టూడియోస్ పతాకంపై రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భూమి శెట్టి లీడ్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నాతో పాటు శ్రియా రెడ్డి, రోహిత్ సరాఫ్, సముద్రఖని, నాజర్, మురళీ శర్మ, రజత్ కపూర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జనవరి 8న సంక్రాంతి కానుకగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. 'హనుమాన్' విజయం తర్వాత పీవీసీయూ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ప్రళయ్.. ధురంధర్ తర్వాత రణ్‌వీర్ సింగ్ కొత్త ప్రాజెక్టు ఇదే..

'ప్రళయ్' అనే కొత్త సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన రణ్‌వీర్ సింగ్

ముంబై నేపథ్యంలో భారీ స్థాయిలో పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్

'స్కామ్ 1992' ఫేమ్ జై మెహతా దర్శకత్వం, కీలక పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్

సుమారు రూ.300 కోట్ల బడ్జెట్‌తో బిర్లా, హన్సల్ మెహతా, రణ్‌వీర్ సంయుక్త నిర్మాణం

'ధురంధర్' సిరీస్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రణ్‌వీర్ నటిస్తున్న చిత్రం

భారత సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన 'ధురంధర్: ది రివెంజ్' తర్వాత బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్ తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. 'ప్రళయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం షూటింగ్ ఆదివారం ముంబైలో ప్రారంభమైంది. పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణను ముంబై పరిసర ప్రాంతాల్లోని లైవ్ లొకేషన్లలో నిర్వహిస్తున్నారు. 'స్కామ్ 1992: ది హర్షద్ మెహతా స్టోరీ', 'లూటేరే' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన సిరీస్‌లకు దర్శకత్వం వహించిన జై మెహతా ఈ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడైన జై, చాలాకాలంగా ఈ కథపై పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా కాకుండా, ఓ కీలక పాత్రలో 'లోకా' ఫేమ్, మలయాళ నటి కల్యాణి ప్రియదర్శన్ నటిస్తున్నారు. కుప్పకూలుతున్న ప్రపంచంలో మనుగడ, ధైర్యం, విలువైన వాటి కోసం సాగే పోరాటమే ఈ చిత్ర కథాంశం. సుమారు రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. భారతదేశంలో ఇంత భారీ స్థాయిలో ఇలాంటి కథాంశంతో సినిమా రావడం ఇదే తొలిసారని దర్శకుడు హన్సల్ మెహతా పేర్కొన్నారు. రణ్‌వీర్ సింగ్ ఈ ప్రాజెక్ట్‌పై చూపిన ఆసక్తి, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త అనన్య బిర్లాకు చెందిన బిర్లా స్టూడియోస్, హన్సల్ మెహతా-సాహిల్ సైగల్‌కు చెందిన ట్రూ స్టోరీ ఫిలింస్, రణ్‌వీర్ సింగ్ సొంత నిర్మాణ సంస్థ మా కసమ్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జై మెహతా, విశాల్ కపూర్ కలిసి రాసిన ఈ ఒరిజినల్ కథపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ ప్రారంభమైన ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ఇంకా ప్రకటించలేదు.

'స్పిరిట్' లో ప్రభాస్ ఇంట్రోపై భారీ హైప్.. వంగా కొత్త ప్లాన్ ఇదేనా?

: టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పాన్-ఇండియా స్థాయిలో హైప్ వున్నా మూవీస్ స్పిరిట్ కూడా ఒకటి. ఇందులో ప్రభాస్ ఒక శక్తివంతమైన పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. ముఖ్యంగా ఇందులో ఆయన పాత్రను ఎలా పరిచయం చేయబోతున్నారనే దానిపై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూ, అభిమానుల్లో క్యూరియాసిటీని రెట్టింపు చేస్తోంది. సెంట్రల్ జైల్లో అసలైన విధ్వంసం: తాజా సమాచారం ప్రకారం, 'స్పిరిట్' సినిమా ఒక సెంట్రల్ జైలు వాతావరణంలో ప్రారంభమవుతుందట. జైల్లో ఉన్నట్టుండి పెద్ద గందరగోళం చెలరేగడం, నేరస్థులు నియంత్రణ కోల్పోవడం, అక్కడున్న పోలీసులు కూడా ఆ పరిస్థితిని అదుపు చేయలేక చేతులెత్తేయడం వంటి సన్నివేశంతో కథ మొదలవుతుంది. ఇక ఈ రచ్చ జరుగుతున్న సమయంలోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎంట్రీకి వేదిక సిద్ధమవుతుందని తెలుస్తోంది. భయంతో వణికించే పేరు: అయితే ఈ సీన్‌లో ప్రభాస్‌ను వెంటనే చూపించకుండా, అక్కడి నేరస్థుల భయం ద్వారా ఆయన పవర్‌ను చూపిస్తారట. ఆ పోలీస్ ఆఫీసర్ పేరు వినగానే ఖైదీల ముఖాల్లో స్పష్టమైన భయం కనిపిస్తుందట. ఇక ఎటువంటి డిజైన్డ్ ఫైట్స్ లేదా భారీ డైలాగులు లేకుండా, కేవలం ఆయన పేరుతోనే ఆ పాత్ర ఎంత ప్రమాదకరమైనదో దర్శకుడు సందీప్ వంగా చాలా పవర్‌ఫుల్‌గా ఎస్టాబ్లిష్ చేయబోతున్నారట. పాత హిందీ పాటతో వినూత్నంగా ఇంట్రో: ప్రభాస్ ఎంట్రీ ఎంతో సైలెంట్‌గా, సైకోటిక్ రేంజ్‌లో ఉండబోతోందని టాక్. ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ప్రభాస్ చాలా ప్రశాంతంగా, పాత హిందీ పాటలు వింటూ కేజువల్‌గా జైల్లోకి అడుగుపెడతారట. ఇక చుట్టూ ఉన్న నేరస్థులు భయంతో వణుకుతుంటే, ప్రభాస్ మాత్రం క్లాసిక్ సాంగ్ వింటూ కూల్‌గా కనిపించే ఈ కాంట్రాస్ట్ షాట్ సినిమాలోనే అతిపెద్ద హైలైట్‌గా నిలుస్తుందని అంటున్నారు.

అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!

'మిరాయ్'తో మెప్పించిన రితికా

బలమైన కథ కోసమే తీసుకున్న గ్యాప్

'కొరియన్ కనకరాజు'తో భారీ హిట్

మరిన్ని అవకాశాలతో దూసుకుపోయే ఛాన్స్

ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది. రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.

నాకు అండగా ఆ ఇద్దరు హీరోలు

తన కష్టకాలంలో ఇద్దరు హీరోలు అండగా నిలుస్తారన్న అనుపమ

బాధలో ఉన్నప్పుడు దుల్కర్ సల్మాన్ నుంచి మెసేజ్ వస్తుందని వెల్లడి

దుల్కర్ తర్వాత రామ్ పోతినేనిని ఎక్కువగా విశ్వసిస్తానని స్పష్టం

మాజీ ప్రియుడి నుంచి ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి ప్రస్తావన

దుల్కర్‌తో కలిసి గతంలో మలయాళ చిత్రంలో నటించిన

అనుపమ

ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన సినీ జీవితంలో తనకు అండగా నిలిచే ఇద్దరు హీరోల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తాను మనసు బాగోలేనప్పుడు, కష్టకాలంలో ఉన్నప్పుడు తనను ఓదార్చే స్నేహితులు ఇండస్ట్రీలో ఉన్నారని తెలిపారు. వారిలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఉన్నారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు దుల్కర్ సల్మాన్‌దేనని అనుపమ అన్నారు. "నేను ఎప్పుడు డల్‌గా ఉన్నా, దుల్కర్ నుంచి నాకు ఒక మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతాను. ఆయనతో కాసేపు మాట్లాడితే నా బాధ అంతా మాయమైపోతుంది" అని ఆమె వివరించారు. దుల్కర్ తర్వాత, తాను ఎక్కువగా విశ్వసించే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్ అని అనుపమ తెలిపారు. వీరిద్దరితో ఉన్న స్నేహబంధం తనకెంతో విలువైందని ఆమె పేర్కొన్నారు. గతంలో అనుపమ, దుల్కర్ కలిసి మలయాళ చిత్రం 'జోమోంటే సువిశేషంగళ్'లో నటించిన విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా, తన గత ప్రేమ సంబంధంలో ఎదుర్కొన్న మానసిక వేధింపుల (నార్సిసిస్టిక్ అబ్యూజ్) గురించి కూడా ఆమె ప్రస్తావించారు. అలాంటి వ్యక్తులు ఇతరులను ఎప్పుడూ తమ నియంత్రణలో ఉంచుకోవాలని ప్రయత్నిస్తారని, ఇది చాలా నిశ్శబ్దంగా జరిగే వేధింపు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.